APBIL/26/A4072.

గోదావరి భవిష్యత్

# వార్త

గోదావరి స్పెషల్ బులిటెన్

తెలుగు దినపత్రిక

సంపుటి : 1 | సంచిక : 141 | అక్టోబర్ 9 శుక్రవారం 2026 | పేజీలు : 8 | వెల : 5 రూ.

## ఢిల్లీలో కుప్పకూలిన నాలుగు అంతస్తుల భవనం.. గర్భిణీ సహా బాలిక మృతి

ఈశాన్య ఢిల్లీలోని సీమాపురి ప్రాంతంలో నాలుగు అంతస్తుల భవనం బుధవారం అకస్మాత్తుగా కుప్పకూలింది. ఈ ఘటనలో గర్భిణితో పాటు ఓ బాలిక అక్కడికక్కడే మృతి చెందగా.. పలువురు శిథిలాల కింద చిక్కుకుపోయారు. డీసీపీ రాజేంద్రప్రసాద్ మీనా తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో ఢిల్లీలోని సీమాపురి ప్రాంతంలో ఓ నాలుగు అంతస్తుల భవనం కుప్పకూలింది. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది, రక్షక దళాలు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. స్థానికుల సహాయంతో ఇప్పటివరకూ 8 మందిని రక్షించి.. బాధితులను స్థానిక రాజీవ్ గాంధీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌కు తరలించారు. కాగా.. ఈ ప్రమాదంలో గులాఫ్సా(21) అనే నాలుగు నెలల గర్భిణీ సహా పన్నెండేళ్ల బాలిక మృతి చెందినట్లు ఆయన వెల్లడించారు. రక్షణ చర్యలను ముమ్మరం చేశామన్నారు. ఢిల్లీ యూనివర్శిటీ పరిధిలోని సత్యనికేతన్ హాస్టల్ భవనం కూలిన నెల రోజులకే ఈ ప్రమాదం చోటుచేసుకోవడం విషాదకరమని ఆయన అన్నారు. రక్షణ చర్యలు చేపడుతున్న నేపథ్యంలో సీమాపురి పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. కాగా.. మంగళవారం రాత్రి ఉత్తరాఖండ్‌లో సంభవించిన భూకంప ప్రభావంతో ఢిల్లీ ఫాల్ట్ మీదుగా ఉన్న ఈ ప్రాంతంలో పగుళ్లు వచ్చాయని, అందుకే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు. అయితే.. భవనం కూప్పకూలడానికి గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో సీఎం చంద్రబాబు భేటీ

ఢిల్లీ, : రెండు రోజుల పర్యటనలో భాగంగా ఢిల్లీ వెళ్లిన ఏపీ సీఎం చంద్రబాబు ఈరోజు(గురువారం) కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో సమావేశమయ్యారు. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి పెండింగ్‌లో ఉన్న వివిధ అంశాలపై చర్చించారు. దక్షిణాది రాష్ట్రాల జోనల్ కౌన్సిల్ సమావేశంలో చర్చించిన వివిధ అంశాలపై చర్చ జరిగింది. గోదావరి-కావేరి నదుల అనుసంధానం గురించి దక్షిణాది రాష్ట్రాల జోనల్ కౌన్సిల్ సమావేశంలో చర్చించామని.. దీన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు చొరవ తీసుకోవాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షాను ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు.

# స్థలం వద్దనుకుంటే వెనక్కి ఇవ్వాలి!



జగనన్న కాలనీల్లో ఖాళీగా ఉన్న ప్లాట్లకు ఇక కొత్త కేటాయింపులు, లబ్ధిదారులకు మరింత వెసులుబాటు కల్పించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారు. లబ్ధిదారులకు నోటీసులు జారీ చేయాలని భావిస్తున్నారు. ఒకవేల ఇల్లు కట్టుకునేందుకు ఆసక్తి ఉన్నవారికి ప్లాట్లు ఇవ్వాలని.. ప్లాట్లు దక్కిన వారు తమకు వద్దనుకుంటే మరో ప్రాంతంలో ఇవ్వాలని ఆదేశించారు. ఇళ్ల స్థలాల సమస్యల్ని పరిష్కరించడానికి ముగ్గురు మంత్రులతో కమిటీని ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఇళ్ల స్థలాలకు సంబంధించిన సమస్యల పరిష్కారంపై ఫోకస్ పెట్టింది. కేబినెట్ సమావేశం తర్వాత మంత్రులతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ అంశంపై చర్చించారు. 45 రోజుల్లోగా ఇళ్ల స్థలాలకు సంబంధించిన సమస్యల్ని పరిష్కరించాలని నిర్ణయించారు. దీని కోసం ముగ్గురు మంత్రులతో కమటీ ఏర్పాటు చేశారు.. గృహనిర్మాణశాఖల మంత్రి పార్థసారథి, రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌తో పాటుగా మంత్రి కందుల దుర్గేష్ కానీ మంత్రి నాదెండ్ల మనోహర్ సభ్యులుగా ఉంటారు. గత ప్రభుత్వ హయాంలో కేటాయించిన జగనన్న కాలనీలకు సంబంధించి లబ్ధిదారులకు నోటీసులు ఇచ్చి.. ఇళ్లు కట్టుకునేందుకు సుముఖంగా ఉన్నారో లేదో తెలుసుకోవాలని నిర్ణయించారు. ఒకవేళ ఇళ్లు కట్టుకుంటామనే లబ్ధిదారులకు సహకారం అందించాలని.. ఒకవేళ అక్కడ ఇల్లు కట్టుకునేందుకు విముఖంగా ఉండేవారికి వేరేచోట ఇళ్ల స్థలాలు కేటాయించే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. కొంతమంది అక్కడ సరైన రవాణా, ఇతర వసతులు లేకపోవడంతో ఇళ్లు కట్టుకునేందుకు సుముఖంగా లేరని మంత్రులు సీఎం దృష్టికి తీసుకొచ్చారు. ఈ లేఅవుట్లలో ఖాళీ స్థలాలు, లబ్ధిదారులు వద్దనుకున్న స్థలాల రిజిస్ట్రేషన్ రద్దు చేసి అర్హులైనవారికి కేటాయించేలా కమిటీ నేవిదక అందించాలని సూచించారు. ఇటీవల నిర్వహించిన ఆవాస్ సర్వేలో రెండు లక్షల మందికి ఇళ్ల స్థలాలు కావాలని గుర్తించగా.. అందుకు భూ సేకరణ ఎలా చేయాలని అంశాన్ని కూడా కమిటీ పరిశీలించాలని సూచించారు. గత ప్రభుత్వంలో ఇళ్ల స్థలాల కోసం భూసేకరణ చేయగా.. అందులో జరిగిన అక్రమాలపై విజిలెన్స్ దర్యాప్తు చేసి నివేదిక సమర్పించింది. దీంతో బాధ్యులపై క్రిమినల్ చర్యలు తీసుకోనున్నారు. మరోవైపు గత ప్రభుత్వ హయాంలో కేంద్రం ్రాహీూ (ప్రధానమంత్రి ఆవాస్ యోజన) అర్బన్ -1.0 కింద ఇళ్లను మంజూరు చేసింది. వీటిలో 3.71 లక్షల ఇళ్ల నిర్మాణం ఇప్పటికి ప్రారంభించలేదు.. దీంతో కేంద్రం ఈ ఇళ్లను రద్దు చేసింది. 2024 డిసెంబర్ నాటికే ఇళ్ల నిర్మాణ పథకం గడువు ముగిసింది. కూటమి ప్రభుత్వంతో పాటుగా ఇతర రాష్ట్రాల ప్రభుత్వాలు కేంద్రానికి రిక్వెస్ట్ చేయడంతో ఆ గడువు రెండుసార్లు పొడిగించారు. తాజాగా 2026 జులై ప్రాతిపదికగా తీసుకుని.. నిర్మాణం చేపట్టని ఇళ్లను రద్దు చేసినట్లు కేంద్రం రాష్ట్రానికి లేఖ రాసింది. కేంద్రం 3.71 లక్షల ఇళ్ల నిర్మాణాలను రద్దు చేయడంతో.. వీటిలో 1.27 లక్షల ఇళ్లకు సంబంధించి జియోట్యాగింగ్ పూర్తయ్యింది కాబట్టి.. వాటిని తిరిగి పునరుద్ధరించాలని ఏపీ ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. మిగలిన 2.44 లక్షల ఇళ్లను ్రాహీూ (ప్రధానమంత్రి ఆవాస్ యోజన) అర్బన్-2.0లోకి మళ్లించాలని రికట?వ్స్ట్ చేసింది. మరి కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

## అధినాయకుడి తీరు నచ్చకే.. వైసీపీ వీడుతున్న నేతలు: ఎమ్మెల్యే గంటా



విశాఖపట్నం : ఎన్నికలు ఎప్పుడొచ్చినా ఫలితాలు మాత్రం ఏకపక్షంగా ఉంటాయని భీమిలి ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. కూటమి గెలుపు ఖాయమని స్పష్టం చేశారు. గురువారం భీమిలి నియోజకవర్గంలోని ఆనందపురం మండలం శొంఠ్యాం గ్రామానికి చెందిన దాదాపు 200 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. కండువా కప్పి వారిని పార్టీలోకి ఎమ్మెల్యే గంటా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు చేస్తున్న అభివృద్ధి చూసి అనేక మంది పార్టీలో చేరుతున్నారని తెలిపారు. వైసీపీ అధినాయకుడు తీరు, వ్యవహార శైలి నచ్చక ఆ పార్టీని విడుతున్నారని అన్నారు. ఈ చేరికలు ఆరంభం మాత్రమేనని.. భవిష్యత్తులో మరెన్నో చేరికలు ఉంటాయని వివరించారు. వైసీపీ ఖాళీ అవుతుందని తాను ముందే చెప్పానని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు తమ క్యాడర్, లీడర్లు అంతా సిద్ధంగా ఉన్నారని గుర్తు చేశారు. భీమిలి ఓ హైదరాబాద్‌లోని గచ్చిబౌలి తరహాలో అభివృద్ధి చెందుతోందని ఈ సందర్భంగా ఆయన ధీమా వ్యక్తం చేశారు. గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు అవుతుందని వివరించారు. అలాగే అనేక ఐటీ కంపెనీలు వచ్చాయి.. వస్తున్నాయని గంటా శ్రీనివాసరావు తెలిపారు. వైసీపీలో రాజీనామాల పర్వం కొనసాగుతోంది. ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమలోని అనంతపురం వరకు ఆ పార్టీని వీడుతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. తాజాగా భీమిలి నియోజకవర్గంలో కొన్ని వందల కుటుంబాలు వైసీపీకి దూరమయ్యాయి. అలాగే విజయనగరం జిల్లాలో కూడా ఇప్పటికే ఆ పార్టీ దాదాపుగా ఖాళీ అయింది. మరికొన్ని రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలకు నగారా మోగనుంది. ఈ ఎన్నికల్లో కూటమిదే హవా అనే ఓ ప్రచారం ఊపందుకుంది.

## రువాండ జాతీయ AI పాలసీ నుంచి అగ్ర రాజ్యాలు నేర్వాల్సినది ఇదే!



ఆధునిక సాంకేతికతను ఒడిసిపట్టుకుంటూ ఆఫ్రికా ఖండంలో డిజిటల్ హబ్‌గా ఎదుగుతున్న రువాండ తాజాగా తన జాతీయ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) పాలసీని అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందించింది. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడం.. ఆర్థిక వృద్ధిని వేగవంతం చేయడం.. సామాజిక సేవలను పారదర్శకంగా అందించడంలో ఏఐ సాంకేతికతను ఒక శక్తివంతమైన సాధనంగా మలచాలని ఈ పాలసీ లక్ష్యంగా పెట్టుకుంది. కేవలం సాంకేతిక అభివృద్ధి మాత్రమే కాకుండా సామాన్యుడికి సైతం ప్రయోజనం చేకూరేలా ఈ విధానాలను అద్భుతంగా తీర్చిదిద్దారు. "భారతీయ బడ్జెట్" అనేది ఏ గ్లోబల్ బిజినెస్ మొఘల్‌కైనా ఒక పెద్ద పరీక్షే... అందులో 'మస్క్' జుజుబీ అంతే.. ఈ పాలసీలో భాగంగా ఆరోగ్య - వ్యవసాయ రంగాలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చారు. ఏఐ ఆధారిత విశ్లేషణల ద్వారా వ్యాధుల ముందస్తు అంచనా వేయడం, వైద్య సేవలను మారుమూల ప్రాంతాలకు విస్తరించడం వంటి చర్యలు చేపట్టనున్నారు. అలాగే రైతులు పంటల దిగుబడిని పెంచుకోవడానికి, వాతావరణ మార్పులను ముందుగానే అంచనా వేయడానికి అవసరమైన ఏఐ ఆధారిత సూచనలను అందించనున్నారు. దీనివల్ల దేశ ఆర్థిక వెన్నెముక అయిన వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు వస్తాయని ప్రభుత్వం ఆశిస్తోంది. ూశ్రీంశీ =ఘుస - జగన్ హిందువుగా మారు...విజయసాయిరెడ్డి షాకింగ్ కామెంట్స్ ! ప్రభుత్వ పాలనలో పారదర్శకతను పెంచేందుకు పబ్లిక్ సెక్టార్ డేటాను డిజిటలైజ్ చేసి ఏఐ సేవలతో అనుసంధానించనున్నారు. దీనిద్వారా ప్రభుత్వ సేవలు పౌరులకు మరింత వేగంగా, కచ్చితత్వంతో అందుతాయి. మరోవైపు చిన్న - మధ్యతరహా పరిశ్రమలు తమ వ్యాపారాలను అభివృద్ధి చేసుకోవడానికి ఏఐ టెక్నాలజీని ఉపయోగించుకునేలా సాంకేతిక, ఆర్థిక సహకారం అందించనున్నారు. స్థానిక స్టార్టప్‌లను ప్రోత్సహించడానికి ప్రత్యేక నిధులు, హ్యాకాథాన్‌లను ఏర్పాటు చేయాలని పాలసీలో పొందుపరిచారు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో భాగంగా విద్యారంగానికి పెద్దపీట వేశారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు ఏఐ - డిజిటల్ టెక్నాలజీపై అవగాహన కల్పించడంతో పాటు.. ఉన్నత విద్యలో ప్రత్యేక రీసెర్చ్ ప్రోగ్రామ్‌లను ప్రవేశపెట్టనున్నారు. గ్లోబల్ యూనివర్సిటీలతో భాగస్వామ్యాలు కుదుర్చుకుంటూ రువాండన్ యువతను అంతర్జాతీయ స్థాయి ఏఐ నిపుణులుగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను రూపకల్పన చేశారు. అయితే ఈ సాంకేతిక అభివృద్ధి అంతా నైతిక విలువలతో కూడుకున్నదిగా ఉండేలా చూస్తున్నారు. ప్రజల వ్యక్తిగత గోప్యతను కాపాడుతూ.. సురక్షితమైన డేటా ఎకోసిస్టమ్‌ను ఏర్పాటు చేయడానికి ప్రత్యేక మార్గదర్శకాలను రూపొందించారు. ప్రభుత్వ సంస్థలలో ఏఐ నిబంధనలు సక్రమంగా అమలయ్యేలా చూడటానికి ప్రత్యేక అధికారులను నియమించనున్నారు. మొత్తానికి ప్రజల సంక్షేమమే పరమావధిగా రువాండ ప్రభుత్వం తెచ్చిన ఈ ఏఐ పాలసీ ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఆదర్శంగా నిలుస్తోంది. ఇక భారతదేశంలో కృత్రిమ మేధస్సుకు కావాల్సినంత ప్రోత్సాహం ఉన్నా.. ఇది పేద ప్రజల బాగు కోసం ఎంతవరకూ ఉపయోగపడుతుందో.. ఇక్కడ ప్రభుత్వ పాలసీ ఏవిధంగా ప్రజలకు సహకరిస్తుంది? అన్నదానిపై మరింత స్పష్టత రావాల్సి ఉంది.

## యుద్ధం : అమెరికాకు నష్టం ఎంత ?!



ఇరాన్ తో యుద్ధం మూలంగా అమెరికా సైనిక విమానాలు, డ్రోన్లకు జరిగిన నష్టం రూ.32 వేల కోట్లు అని కాంగ్రెషనల్ రీసెర్చ్ సర్వీస్ (సీఆర్ఎస్) నివేదికలు సూచిస్తున్నాయి. అయితే ఇది యుద్ధ ఖర్చులో ఒక భాగం మాత్రమే. దీనికి మించి సైనిక ఖర్చు చాలా ఎక్కువ అని ఇతర నివేదికలు సూచిస్తున్నాయి. రూ.32 వేల కోట్లు అనేది విమానాలు, డ్రోన్ల వరకు మాత్రమే అని, మొత్తం సైనిక ఖర్చు రూ.3 నుండి రూ.4 లక్షల కోట్ల వరకు ఉంటుందని సీఆర్ఎస్, సీబీఓ, పెంటగాన్ నివేదికలు తెలియజేస్తున్నాయి. యుద్ధం కారణంగా అమెరికా సైనిక సామర్థ్యంతో పాటు ఆర్థికంగా కూడా తీవ్రంగా ప్రభావితం అయినట్లు తెలుస్తుంది. "భారతీయ బడ్జెట్" అనేది ఏ గ్లోబల్ బిజినెస్ మొఘల్‌కైనా ఒక పెద్ద పరీక్షే... అందులో 'మస్క్' అంతే.. సైనిక ఆయుధాలు, కమ్యూనికేషన్ల రంగంలో దాదాపు 60 శాతం నష్టం జరిగిందని, ఎయిర్ క్రాఫ్ట్, డ్రోన్లు, వందలకొలదీ బేస్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్స్, ఆపరేషనల్ ఇంధనం వంటి రంగాల మీద ఈ యుద్ధం తీవ్రంగా ప్రభావం చూపినట్లు తెలుస్తుంది. 2026 ఫిబ్రవరి 28న అమెరికా ఇజ్రాయిల్ తో కలిసి ఇరాన్ మీద 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' ప్రారంభించాయి. ఇరాన్ అణు సౌకర్యాలు, సైనిక లక్ష్యాల మీద దాడులు జరిగాయి. ఇరాన్ ప్రతిదాడుల మూలంగా అమెరికాకు నష్టం వాటిల్లుతూ వస్తుంది. యుద్ధంలో 81 అమెరికా సైనిక విమానాలు, హెలికాప్టర్లు, డ్రోన్లు ధ్వంసం కావడం, దెబ్బతినడం జరిగింది. వీటి భర్తీ ఖర్చు రూ.16 వేల కోట్ల నుండి రూ.31 వేల కోట్లుగా అంచనా వేస్తున్నారు. దెబ్బతిన్న వాటికి మరమ్మతులు నిర్వహించి తిరిగి వినియోగంలోకి తీసుకువచ్చారు. ఒక్కొక్కటి రూ.250 నుండి రూ.420 కోట్ల విలువైన 45 ఎమ్ క్యూ9 డ్రోన్లు దెబ్బతిన్నాయి. కువైట్ ఫ్రెండ్లీ ఫైట్, ఇరాన్ మీద, జోర్డాన్ బేస్ మీద దాడిలో 12ఎఫ్ - 15ఈ ఫైటర్ జెట్లు ఇరాన్ ప్రతిదాడిలో దెబ్బతిన్నట్లు సమాచారం. రూ.90 మిలియన్ డాలర్ల విలువైన అత్యాధునిక 1 ఎఫ్ - 35 ఎ స్టెల్త్ ఫైటర్, 7 కేసీ -135 రిఫ్యూయలింగ్ విమానాలు క్రాష్ అయిన వాటిలో ఉన్నాయి. ఇరాన్ ప్రతి దాడులలో కువైట్, బహ్రెయిన్, యూఏఈ, సౌదీ, ఇరాక్, ఒమన్, జోర్డాన్ లోని అమెరికా బేస్ లలో వందల భవనాలు, స్ట్రక్చర్లు దెబ్బతిన్నాయి. అత్యధిక ఫ్లైయింగ్ అవర్స్ కారణాం ఇంధనం ఖర్చు కావడంతో భారం పెరిగింది. ఇవన్నీ పునరుద్దరించాలంటే సంవత్సరాల పాటు సమయం పడుతుందని తెలుస్తుంది. మొత్తానికి యుద్ధం మూలంగా అమెరికా నష్టపోవడంతో పాటు, ప్రపంచంలోని వివిధ దేశాల మీద తీవ్ర ప్రభావం చూపుతుంది.

## బియ్యం కేజీ వంద... ఏమి తిని బతకాలి ?



బియ్యం కేజీ వంద రూపాయలు మార్క్ దాటుతోంది. ఇది నిజంగా ఆశ్చర్య పరచే విషయంగానే చూడాలి. ఎంత ధరలు పెరిగినా బియ్యం విషయంలో ఆ దూకుడు ఎపుడూ కనిపించలేదు, ఇపుడు ఎల్ నినో పుణ్యామని హద్దులు దాటేస్తోంది. బియ్యం ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. చుక్కలు కనిపిస్తాయని చెప్పడమే తప్ప చూసినది అనుభవంలోకి వచ్చినదీ లేదు, కానీ ఇపుడు అచ్చంగా అదే పరిస్థితి ఉంది. సామాన్యుడుకి మధ్యతరగతికి చుక్కలే పట్టపగలే కనిపిస్తున్నాయి. పెరిగిన నిత్యావసరాల ధరలను చూసి బడుగు జీవులు తారెత్తుతున్నారు. ఏమి కొనేటట్టు లేదు ఏమి తినేటట్లు లేదు అన్నది మళ్లీ పాడుకోవాల్సిన దారుణమైన పరిస్థితులు వచ్చేశాయి. వేంగంగా సెంచరీకి : ఈ రోజున మార్కెట్ లో చూస్తే బియ్యం ధరలు బంగారం ధరలతో పోటీ పడుతున్నాయి. బంగారం అయితే మోజు తగ్గించుకుంటారు, కొనడం మానేసుకుంటారు. కానీ బియ్యం ధరలు పెరిగితే ఎలా. ఇంట్లో పొయ్యి మీద గిన్నెలో బియ్యం ఉడికేది ఎలా. ఇది కదా సాధారణ జనం వేదన. సాధారణ సన్నబియ్యం ధరలు కూడా పరుగులు తీస్తూ పట్టుకోమని సవాల్ విసురుతున్నాయి. ఎక్కడో కాదు ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా బియ్యం ధరలు భారీగా పెరిగాయి. దాంతో సంచి డబ్బులతో బజారు కెళ్ళి జేబులకు సరిపడ సరుకు తెచ్చుకోవాల్సి వస్తోందని వాపోతున్నారు. అన్నమో రామచంద్రాయేనా : ఈ దేశంలో ఇప్పటిదాకా అన్నానికి కొరత అయితే లేదు, ఎందుకంటే అవసరానికి మించి ధాన్యం పంట పండుతూ వచ్చింది. చాలా సందర్భాలలో వరి పండించవద్దు అని పాలకులే సూచించే నేపథ్యం ఉంది. కానీ ఈసారి అలా కాదు, ఎల్ నినో ప్రభావంతో ఒక్కసారిగా దిగుబడి తగ్గిపోయింది. దాంతో ధరలు కూడా పెరిగిపోతున్నాయి. సాధారణ సన్న బియ్యం ధర చూస్తే గత నాలుగు నెలల క్రితం కిలో యాభై రూపాయల నుంచి 55 గా ఉంటే ఇపుడు అది ఏకంగా 85 రూపాయల దాకా ఎగబాకేసింది. దాంతో బియ్యం ధరను చూస్తే షాక్ తినాల్సి వస్తోంది అని సాదర జనం గోడు పెడుతున్నారు. ఇక తమిళనాడు వంటి పొరుగు రాష్ట్రాలలో పండుగ సీజన్ నాటికి కొన్ని రకాల బియ్యం ధరలు కిలో ఏకంగా వంద రూపాయలు దాటే అవకాశం ఉందని మిల్లు యజమానులు ఇప్పటి నుంచే అంచనా వేస్తున్నారు. అదే సమయంలో బాస్మతి వంటి ప్రీమియం రకాల ధరలు ఇప్పటికే కిలో 130 నుండి 240 పైనే పలుకుతున్నాయి. ఇంతలా ధరలు పెరగడానికి కారణం ఏమిటి అన్నది చూస్తే దిగుబడి తగ్గడం అన జవాబు వస్తోంది. ఎల్‌నీనో ప్రభావం వల్ల కొన్ని ప్రాంతాల్లో వర్షాభావ పరిస్థితుల వల్ల వరి సాగు విస్తీర్ణం తగ్గి దిగుబడి పెద్ద ఎత్తున తగ్గిపోయింది. అలాగే మార్కెట్‌లో ధాన్యం నిల్వలు తగ్గడంతో ఓపెన్ మార్కెట్‌లో మిల్లు యజమానులు ఎక్కువ ధర పెట్టి ధాన్యాన్ని కొనుగోలు చేయాల్సి వస్తోంది. ఇది కూడా ధరల పెరుగుదలకు మరో కారణంగా చెబుతున్నారు. ఎరువులు, కూలీల ఖర్చులు రవాణా ఛార్జీలు పెరగడం కూడా రిటైల్ ధరలపై ప్రభావం చూపుతోంది అని అంటున్నారు. ప్రభుత్వాలు అయితే సగటు రేటును నియంత్రించడానికి చర్యలు తీసుకుంటున్నప్పటికీ అంతగా ఫలితాన్ని ఇవ్వడం లేదు, బహిరంగ మార్కెట్‌లో నాణ్యమైన సన్నబియ్యం ధరలు మాత్రం వంద మార్క్ ని తాకేస్తున్నాయి. దీంతో గంజి నీళ్ళకు అయినా గతి ఉంటుందా అన్నది సామాన్యుడు వేస్తున్న ప్రశ్న.

# యోగీ మోడీ అవుతారా.. యూపీ భారమా వరమా ?



ఉత్తర ప్రదేశ్ లో బీజేపీని రెండు సార్లు అధికారంలోకి తీసుకుని వచ్చిన డైనమిక్ లీడర్ గా యోగీ ఆదిత్యానాథ్ కి పేరు ఉంది. ఆయన ఒక దశలో దేశానికి కాబోయే ప్రధాని అన్న పేరు గడించారు. మోడీ తరువాత స్థానం ఆయనదే అని కాషాయం పార్టీలో సైతం సీరియస్ గానే చర్చ సాగింది. అయితే యోగీ ఎప్పుడైతే 2024 ఎన్నికల్లో బీజేపీకి ఎంపీల బలాన్ని సగానికి సగం తగ్గించేశారో నాటి నుంచి ఆయన రాజకీయ ప్రభ మెల్లగా తగ్గుతూ వస్తోంది అన్న విశ్లేషణలు ఉన్నాయి. ూశ్రీంశీ =ఘుస - నిర్మాతకు నమ్మకం పోతే.. ఇండస్ట్రీ పరిస్థితి ఏంటి? యోగీ చరిష్మాతోనే : అంత మాత్రం చేత యోగీ ఏమీ కాదని ఎక్కడా లేదు. బీజేపీకి యూపీకీ ఈ రోజు కూడా యోగీనే ఆశా కిరణంగా ఉన్నారు. ముచ్చటగా మూడోసారి యూపీలో బీజేపీని గెలిపిస్తే కనుక యోగీ మరో నరేంద్ర మోడీ అవడం ఖాయం. ఆయనకు బీజేపీలో ప్రధాని అవకాశాలు మరింత పదిలంగా ఉంటాయి. 2027 మార్చిలో జరిగే యూపీ ఎన్నికల్లో యోగీ బీజేపీ విజయ తీరాలకు చేరుస్తారా అన్నదే పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది. యోగీ చరిష్మాతో మరోసారి యూపీ ఎన్నికలను బీజేపీ గట్టిగా ఎదుర్కోబోతోంది. యూపీలో మరోసారి బీజేపీని గెలిపించే బాధ్యతను అధినాయకత్వం యోగీ మీదనే పెట్టింది. అంటే 2027 ఎన్నికల్లో మరోసరి బీజేపీ గెలిస్తే ఆయన హ్యాట్రిక్ సీఎం గా ప్రమాణం చేస్తారు అన్న మాట. ఒక విధంగా అది ఆయన ఇమేజ్ ని రెట్టింపు చేసే విషయంగా ఉంటుంది. అదే సమయంలో ఆయన ప్రతిష్టకు పెను సవాల్ గా కూడా యూపీ ఎన్నికలు మారబోతున్నాయి. యూపీలో యోగీ ప్రభావం ఈ రోజుకీ గణనీయంగా ఉంది. కానీ సుదీర్ఘ కాలం పాటు రాష్ట్రాన్ని ఏలిన పార్టీకి సహజంగా యాంటీ ఇంకెంబెన్సీ ఉండడం జరుగుతుంది. అది 2024 లోక్ సభ ఎన్నికల్లో అపుడే చేదు ఫలితాలను ఈచ్చింది. మొత్తం 80 ఎంపీ సీట్లు ఉన్న చోట బీజేపీకి 35 లోపే దక్కాయి అంటే డౌన్ ఫాల్ స్టార్ట్ అయింది అన్న విశ్లేషణలు వినిపించాయి. ఇక యూపీలో ఈసారి బీజేపీ విజయం సాధించడం అంత సులువు అయితే కాదు, ముందే చెప్పుకున్నట్లుగా సుదీర్ఘకాలంగా పాలన చేయడం వల్ల జనాల్లో మార్పు రావాలి అన్నది బలపడుతోంది. అదే విధంగా సమాజ్ వాదీ పార్టీ బలంగా పుంజుకుంటోంది. 2012 నుంచి 2017 దాకా పాలించిన అఖిలేష్ యాదవ్ కి ఆదరణ పెరుగుతోంది. ఆయనకు రాజకీయ సామాజిక పరిస్థితులు అనుకూలిస్తున్నాయి. ఆయన కూడా తన పీడీఏ పిచ్‌డా దళిత్, అల్పసంఖ్యాక్ నినాదాన్ని జనంలో పెడుతూ దానిని మరింత విస్తృతం చేశారు. పీడీఏలోని పి అంటే పండిట్ బ్రాహ్మణులు అన్న మాట. యూపీ ఎన్నికల్లో పది నుంచి పన్నెండు శాతం బ్రాహ్మణులు ఉన్నారు. ఇక దళితులు మైనారిటీలు కూడా ఎస్పీ ఓటు భాంక్ గా ఉన్నారు. యాదవులు ఎపుడూ ఆ పార్టీకి కంచుకోటగా ఉన్నారు. దాంతో బీజేపీకి ఎస్పీ నుంచే అసలైన రాజకీయ సవాల్ ఎదురు అవుతుందని అంటున్నారు. మరో వైపు చూస్తే యూపీ బీజేపీలో వర్గ పోరు అధికంగా ఉంది అని అంటున్నారు. అంతర్గత పార్టీ సమీకరణాలు కూడా వ్యతిరేకంగా ఉన్నాయని చెబుతున్నారు. ఇవన్నీ పక్కన పెడితే యోగీ పాలనలో అనుకూలతలు కూడా ఉన్నాయి. యోగి ఆదిత్యనాథ్ తన బుల్డోజర్ జస్టిస్ తో చాలా వర్గాలలో పేరు తెచ్చుకున్నారు. ఆ విధంగా తనకంటూ ఒక బలమైన ఇమేజ్ ని సాధించారు. ఇక యూపీలో శాంతిభద్రతల నిర్వహణతో పాటు అభివృద్ధి కార్యక్రమాలతో ఓటర్లను మళ్లీ ఆకట్టుకోవడానికి ఆయన చూస్తున్నారు. గెలిస్తే ఢిల్లీకి : అన్నీ కలిసి వచ్చి ఉత్తరప్రదేశ్ ఎన్నికల్లో మూడవసారి బీజేపీని కనుక యోగీ అధికారంలోకి తెస్తే ఆయన 2029 నాటికి ఢిల్లీకి బదిలీ అయ్యేది ఖాయమని అంటున్నారు. నేరుగా ప్రధాని పీఠానికే గురి పెడతారు అని కూడా అంచనా వేస్తున్నారు. దేశంలో యూపీ పెద్ద స్టేట్. ఎక్కువ ఎంపీలు ఉన్న రాష్ట్రం. దాంతో అక్కడ బలమైన నేతగా యోగీ నిలిచి గెలిస్తే కనుక బీజేపీలో ఆయన కచ్చితంగా మరో మోడీ అయి తీరుతారు అని అంటున్నారు. మరి ఆ మ్యాజిక్ ని యోగీ చేస్తారా లేదా అన్నదే చూడాల్సి ఉంది.

APBIL/26/A4072.
గోదావరి భవిష్యత్ వార్త
గోదావరి స్పెషల్ బులిటెన్
తెలుగు దినపత్రిక



## కరప కాశీ వారాహి మాత దేవాలయం తిరిగి ధర్మకర్తకు అప్పగింత అధికారికం గా ఈఓ వెల్లడి చేయాలి



కరప, అక్టోబరు 8 :(జిఎస్ బి వార్త) : కరప శ్రీ కాశీ వారాహి మాత దేవాలయాన్ని తిరిగి ఆలయ ధర్మకర్త చిక్కాల దొరబాబు కు అప్పగిస్తూ దేవాదాయ శాఖ అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి. దేవాదాయ శాఖ ఆధీనంలోకి తీసుకున్న ఆలయం తిరిగి ఇచ్చిన్నట్టు సమాచారం. గతంలో కొన్ని కారణాల వల్ల ఈ ఆలయాన్ని దేవాదాయ శాఖ స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే. అయితే, ఆలయ నిర్వహణ, విశేష పూజలు, భక్తుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని, చట్టపరమైన ప్రక్రియల అనంతరం తిరిగి ధర్మకర్తకే నిర్వహణ బాధ్యతలు అప్పగిస్తూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అలంకరణలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణమంతా భక్తుల కాశీ వారాహి మాత నామస్మరణతో నిండిపోయింది. దేవాదాయ శాఖ నిర్ణయం పట్ల స్థానిక భక్తులు మరియు ఆలయ కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో టెండర్ల నిర్వహణ



ఆత్రేయపురం (జిఎస్బి వార్త) అక్టోబర్ 8 : కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఈరోజు పలు టెండర్లను నిర్వహించారు. ఆలయ పరిసరాల్లో కొబ్బరి చెక్కలను పోగు చేసుకొని హక్కు నిర్వహణకు సంబంధించిన వార్షిక టెండర్‌లో తిమ్మాపురం గ్రామానికి చెందిన శ్రీ పవన్ సూర్య ట్రేడర్స్ అత్యధికంగా రూ. 2,03,49,999కు పాట దక్కించుకున్నారు. దీంతో గత సంవత్సరం కంటే రూ. 40,16,666 అదనపు ఆదాయం దేవస్థానానికి సమకూరినట్లు అధికారులు తెలిపారు. శ్రీ స్వామివారికి నిర్వహించే నిత్య పూల అలంకరణ టెండర్‌ను వాడపల్లి గ్రామానికి చెందిన పైడికొండల వీరబాబు దక్కించుకున్నారు. తులాభారం నిర్వహణకు సంబంధించి సరైన టెండర్ రాకపోవడంతో ఆ టెండర్‌ను వాయిదా వేసినట్లు అధికారులు వెల్లడించారు. అలాగే శ్రీ స్వామివారి చిత్రపటాలు, జూట్ బ్యాగులు, వార్షిక క్యాలెండర్లు, లడ్డు కవర్లు తదితర అంశాలకు సంబంధించిన వివిధ టెండర్లను ఆలయ కార్యనిర్వహణాధికారి కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ కమిషనర్ ఉ కార్యనిర్వహణాధికారి నల్లం సూర్యచక్రధరరావు, ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు , రాజమహేంద్రవరం దేవదాయశాఖ తనిఖీదారులు ఎస్. శైలజ, లక్ష్మీ, పోలవరం గ్రూప్ టెంపుల్స్ ఈఓ బి. కిరణ్, ధర్మకర్తల మండలి సభ్యులు , ఆలయ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వాడపల్లి దేవస్థాన ట్రస్ట్ బోర్డు సాధారణ సమావేశం నిర్వహణ



ఆత్రేయపురం (జిఎస్బి వార్త) అక్టోబర్ 8 : కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఈరోజు ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులతో సాధారణ సమావేశం నిర్వహించారు. ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలు ముఖ్యమైన అంశాలపై చర్చించి ఏకగ్రీవంగా తీర్మానాలు ఆమోదించారు. ఈ సందర్భంగా శ్రీ స్వామి వారి 14వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల ది.29-10-2026 నుండి ది.06-11-2026 వరకు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు నిర్ణయించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా పూల అలంకరణలు, మాడవీధులు మరియు పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక లైటింగ్ ఏర్పాట్ల కోసం టెండర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాల్సిందిగా ధర్మకర్తల మండలి సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. అదేవిధంగా తొమ్మిది రోజుల పాటు జరిగే శ్రీ స్వామి వారి వాహన సేవల సందర్భంగా భక్తులకు ఆధ్యాత్మిక, సాంస్కృతిక వైభవాన్ని అందించేందుకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ రాష్ట్రాలకు చెందిన సాంప్రదాయ వాయిద్య బృందాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా వాడపల్లి మరియు పరిసర ప్రాంతాల నుండి భక్తులను ఆలయానికి తరలించేందుకు ఉచిత బస్సుల సౌకర్యాన్ని కల్పించేందుకు కూడా సభ్యులు తీర్మానం చేశారు. అలాగే ది.01-09-2026 నుండి ది.30-09-2026 వరకు ఆలయ జమా-ఖర్చుల వివరాలను పరిశీలించి ఆమోదించారు. దేవస్థాన అవసరాల నిమిత్తం ఒక టాటా ఏస్, అప్పి వాహనాలను కొనుగోలు చేయాలని నిర్ణయించారు. దేవస్థానం లో జరిగిన పలు టెండర్లను పరిశీలించి ఆమోదించడం జరిగింది. వచ్చే ది.20-12-2026న జరిగే ముక్కోటి ఏకాదశి మహోత్సవం సందర్భంగా అధిక సంఖ్యలో తరలివచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, దర్శన ఏర్పాట్లు సక్రమంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ సమావేశంలో ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు, ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

## గోదావరి పుష్కరాలు-2027 పై రాష్ట్ర గౌరవ డీజీపీ సమీక్ష



రాజమహేంద్రి అక్టోబర్ 8 జి ఎస్ బి వార్త : తూర్పుగోదావరి జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో రానున్న పుష్కరాలు-2027 పై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ శ్రీ శ్రీ హరీష్ కుమార్ గుప్తా, ఐపీఎస్., గారు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాకు విచ్చేసిన డీజీపీ శ్రీ హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్., గారికి, అడిషనల్ డీజీ (లా అండ్ ఆర్డర్) శ్రీ ఎన్. మధుసూదన్ రెడ్డి ఐపీఎస్., గారికి ఏలూరు రేంజ్ ఐజీ శ్రీ జీ.వి.జి. అశోక్ కుమార్ ఐపీఎస్., తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ శ్రీ డి. నరసింహ కిషోర్ ఐపిఎస్., గారు మరియు ఇతర పోలీసు అధికారులు ఘన స్వాగతం పలికి పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ సమావేశంలో తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ శ్రీమతి కీర్తి చేకూరి ఐఏఎస్., శ్రీ నారాయణ భరత్ గుప్తా ఐఏఎస్ గారు, జాయింట్ కలెక్టర్ శ్రీ వై. మేఘ స్వరూప్, మున్సిపల్ కమిషనర్ శ్రీ రాహుల్ మీనా, సబ్ కలెక్టర్ శ్రీ శుభం నోక్వాల్ ఐఏఎస్ గారు, ఉమెన్ సేఫ్టీ మరియు రైల్వే ఐ జి గారు శ్రీమతి బి. రాజకుమారి ఐపీఎస్ గారు, శ్రీ సిహెచ్ శ్రీకాంత్ ఐపీఎస్ ఐజీ టెక్నికల్ సర్వీస్ గారు., పుష్కరాల ప్రత్యేక అధికారి, సీఐడీ ఎస్పీ శ్రీ రెడ్డి గంగాధర్ ఐపీఎస్., కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ జి. బిందు మాధవ్ ఐపీఎస్., ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్., కోనసీమ జిల్లా ఎస్పీ శ్రీ రాహుల్ మీనా ఐపీఎస్., పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీ శ్రీ అద్నాన్ నయీమ్ అస్మి ఐపీఎస్ గారు, పోలవరం జిల్లా ఎస్పీ శ్రీ కె. చక్రవర్తి ఐపీఎస్., కృష్ణా జిల్లా ఎస్పీ శ్రీ విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్., తూర్పుగోదావరి జిల్లా అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) శ్రీ పాటిల్ దేవరాజ్ మనీష్ ఐపీఎస్ గారు., తదితర అధికారులు పాల్గొన్నారు.

## 9వ తేదికి 'జనసేనాని పవన్ కళ్యాణ్' మన్యం పర్యటన వాయిదా!



రంపచోడవరం, అక్టోబర్ 8జి ఎస్ బి వార్త : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఈ నెల 9న పోలవరం జిల్లా రంపచోడవరం మండలంలో పర్యటించనున్న నేపథ్యంలో పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. డిప్యూటీ సి ఎం పవన్ కళ్యాణ్ పర్యటన ఈనెల 8వ తేదీన జరగాల్సి ఉండగా, ఒకరోజు వాయిదా పడినట్టు అధికారులు మంగళవారం రాత్రి తెలిపారు. ఆ ప్రకారం ఈనెల 9వ తేదీన పవన్ కళ్యాణ్ పర్యటనలో భగంగా కాకవాడలో హెలిప్యాడ్, బహిరంగ సభ, అభివృద్ధి కార్యక్రమాలు, రాకోట గ్రామంలో గ్రామస్థులతో రచ్చబండ కార్యక్రమం నిర్వహించనున్న నేపథ్యంలో కలెక్టర్ కె. దినేష్ కుమార్, ఎస్పీ కె. చక్రవర్తి, జాయింట్ కలెక్టర్ ఎస్. ప్రశాంత్ కుమార్, రంపచోడవరం సబ్ కలెక్టర్ డొనక పృథ్వీ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి.

## గోకవరంలో గ్రంథాలయాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తా



గోకవరం అక్టోబర్ 8 జి ఎస్ బి వార్త : మండల కేంద్రమైన గోకవరం లో ఉన్న జిల్లా పరిషత్ గ్రంథాలయాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భూపతి రాజు ఈశ్వర వర్మ అన్నారు గోకవరంలో గ్రంథాలయాన్ని గ్రంథాలయ సంస్థ చైర్మన్ఈశ్వరాజ్ రాజు వర్మ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గోకవరం గ్రంథాలయంలో పుస్తకాలు సరిగా లేవని మరిన్ని పుస్తకాలు కావాలని గ్రంథాలయానికి నూతన భవనం నిర్మించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలోతెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ కన్వీనర్ మో ర్త చిట్టి బాబు పలువురు గ్రంథాలయ పోటకులు పాల్గొన్నారు

## సర్ సి వి రామన్ పాఠశాలలో 9వ తేదీ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం




అమలాపురం, అక్టోబర్ 08 ( జి ఎస్ బి వార్త ): అమలాపురంలోని సర్ సి.వి. రామన్ స్కూల్ వేదికగా లయన్స్ క్లబ్ ఎగ్జిక్యూటివ్స్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు... అక్టోబర్ 9వ తేదీ ఉదయం 10 గంటలకు జరిగే ఈ ఉచిత ఐ క్యాంప్‌లో చిన్నారులతో పాటు అవసరమైన వారికి నేత్ర పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కంటి ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతో పాటు దృష్టి సంబంధిత సమస్యలను గుర్తించి అవసరమైన వైద్య సూచనలు అందించనున్నారు. నేటి రోజుల్లో చిన్నారుల్లో కూడా కంటి సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో ఇటువంటి ఉచిత నేత్ర పరీక్షా శిబిరాలు ఎంతో ఉపయోగకరమని నిర్వాహకులు తెలిపారు. ప్రజలు, ముఖ్యంగా తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## 23వ రోజుకు చేరుకున్న వీఆర్ఏ నిరాహార దీక్షలు



గోకవరం అక్టోబర్ 8 జి ఎస్ బి వార్త : గోకవరం MRO కార్యాలయం వద్ద గ్రామ రెవెన్యూ సహాయకులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు గురువారం 23వ రోజుకు చేరాయి. ప్రభుత్వం సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని రాజమండ్రి డివిజన్ వీఆర్ఏల సంఘం అధ్యక్షుడు రామకృష్ణ హెచ్చరించారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, అర్హులకు పదోన్నతులు కల్పించాలని, అనధికారిక విధులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## జిల్లాకు 269 మంది నూతన కానిస్టేబుళ్లు

### ఎస్పీ బిందుమాధవ్ ఆధ్వర్యంలో 45 రోజుల ప్రత్యేక శిక్షణ ప్రారంభం



కాకినాడ సిటీ అక్టోబర్ 8 జి ఎస్ బి వార్త : కాకినాడ జిల్లాకు కొత్తగా 269 మంది సివిల్ పోలీస్ కానిస్టేబుళ్లు కేటాయింపు అయ్యారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయానికి చేరుకున్న వీరికి ఉన్నతాధికారులు సాదర స్వాగతం పలికారు. అనంతరం స్థానిక జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో నూతన కానిస్టేబుళ్లకు ఏర్పాటు చేసిన 45 రోజుల ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ జి. బిందుమాధవ్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ కేటాయింపుల్లో భాగంగా మొత్తం 269 మందిలో 189 మంది పురుషులు, 80 మంది మహిళా కానిస్టేబుళ్లు ఉన్నారు. మహిళా కానిస్టేబుళ్లు ఈ నెల 5వ తేదీన, పురుష కానిస్టేబుళు 7వ తేదీన జిల్లా పోలీసు విభాగంలో రిపోర్టు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, 45 రోజుల పాటు సాగే ఈ ప్రత్యేక శిక్షణలో పోలీసు విధుల నిర్వహణ, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, చట్టాలపై సమగ్ర అవగాహన, ప్రజలతో మర్యాదపూర్వకంగా మెలగడం, పోలీస్ స్టేషన్ల రోజువారీ కార్యకలాపాలు వంటి కీలక అంశాలపై తర్ఫీదు ఇవ్వనున్నట్లు తెలిపారు. నూతన కానిస్టేబుళ్లు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ అడ్మిన్ డాక్టర్ మహంతి కిషోర్ కుమార్, ఏఆర్ డీఎస్పీ వి.జి. శ్రీహరి రావు, ఆర్ఐలు ఏఆర్ ఎం. నరసింహమూర్తి, కె. వెంకటరావుతో పాటు నూతన సివిల్ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## మున్సిపల్ భవన భద్రతపై నిర్లక్ష్యం...

### మొక్కలు మొలిచి బీటవారుతున్న నిర్మాణాలు



సామర్లకోట మున్సిపల్ భవన భద్రతపై మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం కొత్త వచ్చినట్టు కనిపిస్తోంది. భవన నిర్మాణం జరిగి దశాబ్ద కాలం కాకముందే గోడల సందులలో నుండి విపరీతంగా మొక్కలు పుట్టుకువచ్చి గోడలు8 బీటలు తీస్తున్నాయి. ఆ కారణంగా వర్షం నీరు ఆ బేటాలో చేరి గోడలు, సన్ సైడ్ లు చెమగిల్లుతున్నాయి. ఈ విషయంపై మాజీ కౌన్సిలర్లు మన్యం చంద్రరావు, కరణం రాజ్ కుమార్లు అధికారుల నిర్లక్ష్యం పై విమర్శలు గుప్పిస్తున్నారు. తక్షణమే గోడల సందుల్లో నుండి పుట్టుకొస్తున్న మొక్కలను తొలగించి మున్సిపల్ భవన రక్షణకు చర్యలు చేపట్టాలని, పాడైన చోట మరమ్మత్తులు చేపట్టాలని వారు మున్సిపల్ అధికారులను కోరారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

సామర్లకోట, అక్టోబర్ 8, జి ఎస్ బి వార్త : సామర్లకోట కాకినాడ రోడ్డులో గురువారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. స్థానిక పోలీసుల కధనం ప్రకారం సామర్లకోట భీమేశ్వర స్వామి ఆలయం కి వెళ్ళే బ్రిడ్జి సమీపాన స్కూటీని లారీ ఢీ కొట్టడంతో స్కూటీ నడుపుతున్న కాకినాడ ఇంద్ర పాలెం చెందిన మణికంత సాయి (22) కి తీవ్ర గాయలయ్యాయి. దానితో అతనిని చికిత్స నిమిత్తం కాకినాడ ప్రభుత్వాస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతి చెందాడు. ఈ సంఘటన పై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఒలింపిక్స్ లక్ష్యంగా క్రీడాకారులు రాణించాలి

### కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్
### అమరావతి ఛాంపియన్‌షిప్ విజేతలకు ట్రాక్ సూట్లు, షూస్ పంపిణీ
### హాజరైన ఒలింపియన్ క్రీడాకారిణి కె. రజిని




కాకినాడ సిటీ అక్టోబరు 08 జి ఎస్ బి వార్త : జిల్లాలోని క్రీడాకారులు జాతీయ స్థాయికే పరిమితం కాకుండా ఒలింపిక్స్ లక్ష్యంగా నిర్దేశించుకుని, క్రమశిక్షణ, అంకితభావంతో సాధన చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పిలుపునిచ్చారు. రాష్ట్ర స్థాయి అమరావతి ఛాంపియన్‌షిప్ పోటీల్లో పతకాలు సాధించిన జిల్లా క్రీడాకారులకు గురువారం స్థానిక క్రీడా ప్రాధికార సంస్థ కార్యాలయంలో ఆయన ట్రాక్ సూట్లు, స్పోర్ట్స్ షూస్ పంపిణీ చేశారు. ఒలింపియన్ హాకీ క్రీడాకారిణి కె. రజినితో కలిసి ఆయన విజేతలను అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అమరావతి క్రీడల్లో జిల్లా నుంచి 12 విభాగాల్లో 386 మంది పాల్గొనడం గర్వకారణమన్నారు. జట్టు విభాగాల్లో మూడు ప్రథమ, మూడు ద్వితీయ స్థానాలు దక్కించుకోగా, వ్యక్తిగత విభాగాల్లో నాలుగు ప్రథమ, ఏడు ద్వితీయ స్థానాలను కైవసం చేసుకున్నారని తెలిపారు. ఖోఖో, హాకీ, బాస్కెట్‌బాల్, వెయిట్ లిఫ్టింగ్, చెస్, యోగా, బ్యాడ్మింటన్, బాక్సింగ్ వంటి ఎనిమిది విభాగాల్లో మన క్రీడాకారులు సత్తా చాటారని కొనియాడారు. విద్యార్థులను వెన్నంటి ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులు, మెరుగైన తర్ఫీదునిస్తున్న కోచ్‌ల కృషిని ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. అంతర్జాతీయ అథ్లెట్లకు పోటీగా ఎదగాలంటే ఆధునిక సాంకేతికత, సరికొత్త వ్యూహాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. గ్రామీణ స్థాయి నుంచే క్రీడాకారులకు లభిస్తున్న ఈ ప్రోత్సాహం అభినందనీయమని, రాబోయే రోజుల్లో వీరు అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు ఇది దోహదపడుతుందని ఒలింపియన్ కె. రజిని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకొని ఆంధ్రప్రదేశ్‌కు మంచి పేరు తీసుకురావాలని ఆమె యువతను కోరారు. జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి సతీష్ కుమార్ మాట్లాడుతూ పతకాలు సాధించిన 72 మందికి ఈ కిట్లు అందజేశామని తెలిపారు. విజేతలకు శాప్ ద్వారా నేరుగా ఖాతాల్లో నగదు బహుమతులు అందుతాయని చెప్పారు. టీమ్ ఈవెంట్లలో ప్రథమ స్థానానికి లక్ష రూపాయలు, ద్వితీయ స్థానానికి 50 వేల రూపాయలు, వ్యక్తిగత విభాగాల్లో మొదటి స్థానానికి 20 వేల రూపాయలు, రెండో స్థానానికి 10 వేల రూపాయల చొప్పున జమ చేయనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల కోచ్‌లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఘనంగా పోషణ మాసం ముగింపు కార్యక్రమాలు...

### కార్యకర్తలకు సత్కారాలు



సామర్లకోట, అక్టోబర్ 1, జి ఎస్ బి వార్త : జిల్లా శ్రీ మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సిహెచ్ లక్ష్మి ఆదేశాలు మేరకు పెద్దాపురం ప్రాజెక్ట్ అధికారి జి ఉషా ఆధ్వర్యంలో చేపడుతున్న పోషణ మాసం ఉత్సవాలు గురువారం ఘనంగా ముగిసాయి. సూపర్వైజర్ ఎండీ సుల్తానా బీబీ, ఎన్ ఉమాదేవిలు సామర్లకోట మున్సిపాలిటీ లోని బ్రౌన్ పేట 1, 2 సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల్లో, ఇతర ప్రాంతాల్లో "పోషణ మాసం 2026" "మన అంగన్వాడి-మన బాధ్యత" కార్యక్రమాలు గురువారం ఘనంగా నిర్వహించారు. దీనిలో పోషకాహారం పై అవగాహన కల్పించారు. తల్లులు, మానిటరింగ్ కమిటీ సభ్యులు హాజరవగా అంగన్వాడీ ఉత్సవాలు ఈ కేంద్రాలలో నిర్వాహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్ వైజర్ ఎండి సుల్తానా బీబీ పాల్గొని పోషకాహారం ప్రాధాన్యత పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తల సేవలను ప్రశంసిస్తూ వారికి, హెల్పర్లకు ఘనంగా సత్కారాలు చేపట్టారు. అలాగే గర్భిణులకు సీమంతాలు చేపట్టారు. ఇంకా అవగాహన ర్యాలీలు చేపట్టారు. ఆశ వర్కర్, అంగన్వాడి మానిటరింగ్ కమిటీ సభ్యులు, ఎ ఎన్ ఎం, గర్భవతులు, తల్లులు, అంగన్వాడీ కార్యకర్తలు ఎంవీ శ్రీలక్ష్మి, శ్యామల దేవి, శ్యామల కుమారి, శేషారత్నం, అప్పలరాజు, సహాయకులు బాలమ్మ, సత్యనారాయణమ్మ, ధనమ్మ లు పాల్గొన్నారు.

## విద్యార్ధి దశ నుంచి కంటి జాగ్రత్తలు అవసరం...



సామర్లకోట, అక్టోబర్ 8, జి ఎస్ బి వార్త : విద్యార్ధి దశ నుండి కంటి పై శ్రద్ధ చూపాలని లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డి శ్రీనివాసు అన్నారు. సామర్లకోట ప్రతిభా విద్యానికేతన్ పాఠశాలలో విద్యార్థులకు సామర్లకోట శ్రీ భీమేశ్వర లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం గురువారం నిర్వహించారు. పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఈదల ఈశ్వర కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డిస్ట్రిక్ట్ గవర్నర్ చిట్నీడి శ్రీనివాసు హాజరై మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ పిలుపు మేరకు 8వ తేదీ నుండి 18వ తేదీ వరకు 10 రోజుల పాటు పాఠశాలల్లో, కమ్యూనిటీలలో ఉచిత కంటివైద్య శిబిరాలు నిర్వహించి అవసరమైన వారికి జగ్గంపేటలో శస్త్రచికిత్సలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం పాఠశాలలో విద్యార్ధులకు, ఉపాధ్యాయులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెదిరెడ్డి ఉమా మహేశ్వర రావు, పాఠశాల కరెస్పాండెంట్ ఎస్ వివిజి ప్రకాష్, బదుగు బాబీ, ఏలేటి రమేష్, పద్మ తులసి, సలాధి శ్రీనివాసరావు, కొడాలి ఉమా దేవి, కర్రి ఆదినారాయణ రెడ్డి, గుండు శంకర్రావు, తదితరులు పాల్గొన్నారు.

## రత్నరాజు ఆసుపత్రిలో "డెంటల్" "ఈఎస్ఐ" సదుపాయం...

సామర్లకోట, అక్టోబర్ 8, జి ఎస్ బి వార్త : సామర్లకోట పట్టణంలోని సీనియర్ వైద్యులు రత్నరాజు ఆసుపత్రిలో దంత వైద్యానికి సంబంధించి ఈఎస్ఐ సదుపాయం లభించింది. ఆసుపత్రిలోని "అనన్య డెంటల్ క్లినిక్" కు ఈఎస్ఐ సదుపాయం కల్పిస్తూ ప్రభుత్వ అనుమతులు ఇవ్వడంతో త్వరలో సేవలు ప్రారంభిస్తున్నట్టు సీనియర్ వైద్యులు డా. సి సన్యాసిరాజు, డెంటల్ క్లినిక్ వైద్యులు చెప్పారు. ఈ సందర్భంగా గురువారం సామర్లకోట మండలం అచ్చంపేట లోని ఎమ్మెల్యే నివాసంలో వారు ఎమ్మెల్యే నిమ్మకాయల చిన్నరాజప్పను మర్యాదపూర్వకంగా కలిసి ఈఎస్ఐ సదుపాయం పై ఎమ్మెల్యేకు వివరించారు. అలాగే సేవల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఆహ్వానిస్తూ ఎమ్మెల్యేకు ఆహ్వానాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బదుగు శ్రీకాంత్, గౌరవ అధ్యక్షులు అడబాల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.





# సినీ కబుర్లు

## చరణ్ నెక్స్ట్.. టార్గెట్ ఫిక్స్ అయినట్లేనా..



రామ్ చరణ్ తో సుకుమార్ సినిమా అంటే.. రంగస్థలం మూవీకి మించిన అంచనాలు కచ్చితంగా ఉంటాయి. ఇప్పుడు ఆ కాంబో మళ్లీ సెట్స్ పైకి వెళ్లేందుకు రెడీ అవుతున్నట్లు తెలుస్తోంది. అంతేకాదు.. సినిమా ఎప్పుడు మొదలు పెట్టాలి, ఎప్పటిలోగా పూర్తి చేయాలి, ఎప్పుడు రిలీజ్ చేయాలనే విషయంలో కూడా సుకుమార్ క్లియర్ స్ట్రాటజీతో ముందుకు వెళ్తున్నారనే టాక్ వినిపిస్తోంది. పెద్ది తర్వాత చరణ్ చేస్తున్న ఆ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ గ్రాండ్ గా నిర్మిస్తోంది. అయితే రంగస్థలం తర్వాత వీరిద్దరి కాంబోలో వస్తున్న సినిమా కావడంతో మొదటి నుంచే భారీ హైప్ ఉంది. ఇప్పుడు ఆ సినిమాకు సంబంధించిన లాంచింగ్ పై ఇన్ఫర్మేషన్ బయటకు వచ్చింది. దసరా సందర్భంగా ఈ నెల 16 నుంచి 20 మధ్యలో సినిమా పూజా కార్యక్రమాలు నిర్వహించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. బిగ్ బాస్ లో సింపథీ కోసం లవ్ ట్రాక్ వద్దు.. కౌశల్ కీలక వ్యాఖ్యలు! అంటే ఈ దసరాకు చరణ్- సుకుమార్ సినిమా అఫీషియల్ గా మొదలయ్యే ఛాన్స్ ఉందన్నమాట. అయితే దీనిపై మూవీ టీమ్ నుంచి అనౌన్స్మెంట్ రావాల్సి ఉంది. లాంచింగ్ తర్వాత కూడా ఎక్కువ గ్యాప్ తీసుకోకుండా రెగ్యులర్ షూటింగ్ మొదలు పెట్టాలని సుకుమార్ భావిస్తున్నారట. డిసెంబర్ నుంచి షూటింగ్ ప్రారంభించి.. నాన్ స్టాప్ గా షూటింగ్ కంటిన్యూ చేయాలని ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. దాదాపు ఏడాదిలో సినిమాను పూర్తి చేయాలని టార్గెట్ పెట్టుకున్నారట. ఇక డిసెంబర్ లో షూటింగ్ మొదలై ఏడాదిలోపే సినిమా పూర్తయితే.. 2028లో ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి మంచి ఛాన్స్ ఉంటుంది. అందులో కూడా 2028 సంక్రాంతి లేదా సమ్మర్ ను టార్గెట్ గా పెట్టుకున్నట్లు టాలీవుడ్ లో చర్చ జరుగుతోంది. అంటే సినిమా లాంచింగ్ నుంచి రిలీజ్ వరకు ముందుగానే ఓ టైమ్ లైన్ పెట్టుకుని టీమ్ వర్క్ చేయబోతున్నట్లు తెలుస్తోంది. ఆ ప్రాజెక్టుపై అంచనాలు పెరగడానికి మరో రీజన్ సుకుమార్ గత సినిమాలే. పుష్ప ఫ్రాంచైజీతో పాన్ ఇండియా రేంజ్ లో తన మార్క్ చూపించిన ఆయన.. ఇప్పుడు చరణ్ మూవీని ఎలాంటి స్టోరీతో రూపొందిస్తారనేది ఇంట్రెస్టింగ్ గా మారింది. రంగస్థలంలో చరణ్ ను పూర్తిగా కొత్త యాంగిల్ లో చూపించిన సుకుమార్.. ఈసారి కూడా అలాంటి కొత్త ట్రీట్మెంట్ తో వస్తారా అనే చర్చ జరుగుతోంది. ూశ్రీంశీ =ఘుఃఎ - ఇండియన్ 3 : మంచి అవకాశం మిస్ అయ్యింది! ఇప్పటికే ఆ సినిమాకు సంబంధించి మైత్రీ మూవీ మేకర్స్ గతంలో ఓ ఇంట్రెస్టింగ్ పోస్టర్ ను కూడా రిలీజ్ చేసింది. చరణ్, సుకుమార్ కలిసి కనిపించడంతో పాటు రెండు గుర్రాలు ఉన్న ఆ పోస్టర్ అప్పట్లో సోషల్ మీడియాలో వైరల్ అయింది. దీంతో సినిమా స్టోరీపై అప్పటి నుంచి రకరకాల ఊహాగానాలు మొదలయ్యాయి. అయితే ఇప్పుడున్న ఇన్ఫో ప్రకారం చూస్తే.. దసరాకు లాంచింగ్, డిసెంబర్ లో షూటింగ్ స్టార్టింగ్, ఏడాదిలోపు షూటింగ్ కంప్లీట్.. ఆ తర్వాత 2028లో రిలీజ్. అదే నిజమైతే చరణ్- సుకుమార్ సినిమా రిలీజ్ టార్గెట్ దాదాపు ఫిక్స్ అయినట్టే. మరి అందులో నిజమెంతో వేచి చూడాలి.

## మహావతార్.. 'హనుమాన్ అంశ్' ఎంత లాగుతుందో!




'మహావతార్ నరసింహ' తెలుగు రాష్ట్రాల్లో బాక్సాఫీస్ దగ్గర క్రియేట్ చేసిన సెన్సేషన్ అంతా ఇంతా కాదు. రిలీజ్ రోజున కేవలం 30 లక్షల నెట్ కలెక్షన్స్ తో మొదలైన ఈ డబ్బింగ్ యానిమేషన్ చిత్రం.. లాంగ్ రన్ లో ఏకంగా 49.3 కోట్ల భారీ మార్క్ టచ్ చేసి ట్రేడ్ వర్గాలకు మైండ్ బ్లాక్ చేసింది. ఫ్యామిలీ ఆడియన్స్ అండతో బాక్సాఫీస్ దగ్గర ఒక ఊహించని సక్సెస్ స్టోరీని రాసిపెట్టింది. ఇప్పుడు సరిగ్గా అదే బాటలో మరో సాలిడ్ డివోషనల్ కంటెంట్ తో హోంబలే ఫిల్మ్స్ ప్రేక్షకుల ముందుకు వస్తోంది. హిందీలో సైలెంట్ గా విడుదలై రికార్డులు బద్దలు కొట్టిన ఆధ్యాత్మిక చిత్రం 'హనుమాన్ అంశ్' తెలుగు వెర్షన్ అక్టోబర్ 9న గ్రాండ్ గా థియేటర్లలోకి రాబోతోంది. నార్త్ లో తొలి వారం కదలిక లేకపోయినా.. ఆ తర్వాత మౌత్ టాక్ తో పుంజుకుని ఏకంగా 425 కోట్ల వరల్డ్ వైడ్ గ్రాస్ (327 కోట్ల ఇండియా నెట్) రాబట్టి ట్రేడ్ ను షేక్ చేసింది. టాలీవుడ్ మార్కెట్ పరంగా ఈ సినిమాకు ఉన్న అతిపెద్ద అడ్వాంటేజ్ ఏంటంటే.. దీనికి ఇప్పటికే బాక్సాఫీస్ దగ్గర 400 కోట్ల బొమ్మ అనే పవర్ ఫుల్ బ్రాండ్ ఇమేజ్ వచ్చేసింది. పైగా పాన్ ఇండియా ఆడియన్స్ నాడి పట్టిన హోంబలే బ్యానర్ స్వయంగా దీనిని తెలుగులో రిలీజ్ చేస్తుండటం సినిమాకు గట్టి హైప్ తీసుకొచ్చింది. మహావతార్ నరసింహ బ్లాక్ బస్టర్ సక్సెస్ తో ఆ సంస్థకు తెలుగు ప్రేక్షకులతో ఏర్పడిన బాండింగ్ కూడా దీనికి బాగా ప్లస్ కానుంది. అయితే మహావతార్ చిత్రానికి, దీనికి ఒక చిన్న డిఫరెన్స్ ఉంది. ఆ మూవీలో 3డీ యానిమేషన్, నరసింహ స్వామి ఉగ్ర రూపం లాంటి పక్కా థియేట్రికల్ ఎక్స్ పీరియన్స్ ఇచ్చే ఎలిమెంట్స్ ఉన్నాయి. కానీ హనుమాన్ అంశ్ పూర్తిగా నీమ్ కరోలి బాబా జీవితం, ఆధ్యాత్మికత చుట్టూ సాగే ప్రశాంతమైన ఎమోషనల్ జర్నీ. పైగా హిందీలో రిలీజైన రెండు నెలల తర్వాత వస్తుండటంతో, మొదటి రోజే ఓపెనింగ్స్ ఏ రేంజ్ లో వస్తాయనేది ఆసక్తికరంగా మారింది. అంచనాల ప్రకారం చూసుకుంటే.. తెలుగు వెర్షన్ కు ఫైనల్ రన్ లో 18 నుంచి 20 కోట్ల నెట్ వసూళ్లు వస్తే సూపర్ హిట్ అయినట్లే. ఒకవేళ ఫ్యామిలీస్ తో పాటు డివోషనల్ ఆడియన్స్ గట్టిగా ఓన్ చేసుకుంటే మాత్రం 30 కోట్ల టార్గెట్ ఈజీగా దాటే ఛాన్స్ ఉంది. కానీ మహావతార్ కలెక్ట్ చేసిన 49 కోట్ల రేంజ్ కు వెళ్లాలంటే మాత్రం సెకండ్, థర్డ్ వీక్స్ లో కూడా కలెక్షన్స్ ఎక్కడా డ్రాప్ లేకుండా లాంగ్ రన్ లో సత్తా చాటాలి. హిందీలో ఒక స్లో బర్నర్ లా మొదలై ఇండస్ట్రీ హిట్ స్థాయికి వెళ్లిన ఈ సినిమా.. ఇప్పుడు తెలుగు నాట అదే మ్యాజిక్ రిపీట్ చేస్తుందా అనేది అందరిలో ఉన్న క్యూరియాసిటీ. సినిమాలో కంటెంట్ బలంగా ఉంటే మన ప్రేక్షకులు బ్రహ్మరథం పడతారని ఎన్నోసార్లు రుజువైంది. మరి టాలీవుడ్ భక్తి మార్కెట్ స్టామినా ఏంటో, హనుమాన్ అంశ్ బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సెన్సేషన్ క్రియేట్ చేస్తుందో రేపు ఉదయానికే క్లారిటీ వచ్చేస్తుంది.

## బ్రీజీ బీచ్ లుక్‌లో యుక్తి.. గ్లామర్‌తో టర్న్ చేసిన బ్యూటీ!



టాలెంటెడ్ హీరోయిన్ యుక్తి తరేజా తాజాగా సోషల్ మీడియాలో పంచుకున్న సన్నీ బీచ్ ఫోటోలు ఇంటర్నెట్‌లో విపరీతంగా ట్రెండ్ అవుతున్నాయి. "షోర్ థింగ్ " అనే ఆకర్షణీయమైన క్యాప్షన్‌తో ఆమె పంచుకున్న ఈ పిక్స్ నెటిజన్లను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. సముద్ర తీరంలో ఎండల వేడిని ఆస్వాదిస్తూ, చిరునవ్వులు చిందిస్తున్న ఈ సుందరి గ్లామర్ లుక్ ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. లైట్ బ్లూ రఫిల్డ్ టాప్ అండ్ వైట్ జీన్స్ లుక్ : తాజా బీచ్ ఫోటోషూట్ కోసం యుక్తి తరేజా లైట్ బ్లూ కలర్ రిబ్డ్-నిట్ క్రాప్ టాప్‌ను ఎంచుకుంది. లో స్క్వేర్ నెక్ లైన్, డెలికేట్ ఫ్రిల్ డిటైలింగ్ ఉన్న ఈ టాప్ ఆమె అందాన్ని మరింత పెంచింది. ముఖ్యంగా ఫుల్-లెంత్ స్లీవ్స్ కిందకు వచ్చేసరికి డ్రామాటిక్ ఫ్లేర్డ్ బెల్ కఫ్స్‌గా మారడం ఈ ఔట్‌ఫిట్‌కు మోడర్న్ టచ్ తెచ్చింది. ఇక దీనికి మ్యాచింగ్‌గా వైట్ జీన్స్, డెలికేట్ లేస్ హెడ్‌స్కార్ఫ్, పర్ల్ నెక్లెస్ ధరించి పర్ఫెక్ట్ సమ్మర్ వైబ్స్‌లో మెరిసిపోయింది. 'లుట్ గయే' నుంచి మలయాళం, టాలీవుడ్ వరకు ప్రయాణం ఇమ్రాన్ హష్మీ సరసన 'లుట్ గయే' వైరల్ మ్యూజిక్ వీడియోతో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న యుక్తి, మలయాళంలో 'మార్కో' చిత్రంతో నటిగా అడుగుపెట్టింది. ఇక గత ఏడాది 'కె-ర్యాంప్' సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించిన ఈ భామ, ఈ ఏడాది 'కింగ్ జాకీ క్వీన్' చిత్రంలో 'భర్గవి' అనే బలమైన పాత్రలో నటించి మెప్పించింది.. ప్రముఖ దర్శకుల ద్వయం రాజ్ - డీకే తెరకెక్కిస్తున్న సంచలన వెబ్ సిరీస్ 'ఫర్జీ సీజన్ 2'లో ఆమె లీడ్ రోల్ లో ఎంట్రీ ఇస్తోంది. ఇండియన్ ఓటీటీ రంగంలో భారీ ప్రభావాన్ని చూపిన ఈ క్రైమ్ థ్రిల్లర్ తొలి సీజన్ ఘన విజయం సాధించగా, ఇప్పుడు వస్తున్న రెండో సీజన్పై ప్రేక్షకులలో భారీ అంచనాలు నెలకొన్నాయి. కేవలం సినిమాలే కాకుండా ఓటీటీ ప్లాట్‌ఫారమ్‌లోనూ తన సత్తా చాటుతోంది యుక్తి. 'హై జనూన్!' వెబ్ సిరీస్‌తో డిజిటల్ ఆడియన్స్‌ను అలరించిన ఆమె, వరుస ప్రాజెక్టులతో దూసుకెళ్తోంది. ఇక రాబోయే రోజుల్లో కన్నడ చిత్రాలతో పాటు మరిన్ని క్రేజీ ప్రాజెక్టుల్లో నటిస్తూ తన కెరీర్‌ను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లే ప్రయత్నంలో ఉంది. ఇక తన స్టైలిష్ లుక్స్, నేచురల్ గ్లామర్‌తో కుర్రకారును ఫిదా చేస్తున్న యుక్తి తరేజా, భవిష్యత్తులో మరిన్ని హిట్ పాత్రలతో స్టార్‌గా ఎదగాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.

## ఇండియన్ 3 : మంచి అవకాశం మిస్ అయ్యింది!




యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్, శంకర్ కాంబోలో వచ్చిన భారతీయుడు సినిమా పాన్ ఇండియా రేంజ్‌లో అప్పట్లోనే భారీ విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెల్సిందే. తమిళ్‌లో రూపొంది తెలుగు, హిందీతో పాటు అన్ని భాషల్లోనూ భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. భారతీయుడు సినిమాను ఇన్సిపిరేషన్‌గా తీసుకుని పదుల కొద్ది సినిమాలు అన్ని భాషల్లో వచ్చాయి. ఆ సినిమా సన్నివేశాలు వందల సినిమాల్లో వినియోగించడం జరిగింది. అంతటి గొప్ప విజయాన్ని సొంతం చేసుకున్న సినిమాకు సీక్వెల్ అంటే అదే స్థాయిలో అంచనాలు ఉంటాయి. కానీ ఇండియన్ 2 సినిమాతో దర్శకుడు శంకర్ ఆ అంచనాలను అందుకోవడంలో విఫలం అయ్యాడు. సినిమాపై వచ్చిన అంచనాల్లో కనీసం 1% సైతం అందుకోలేక పోవడంతో పాటు, తీవ్రమైన ట్రోల్స్ ను చవిచూడాల్సి వచ్చింది. కమల్ హాసన్ ను అలా చూపడం ఏంటని కొందరు, అదేం కథ అని మరికొందరు ఎవరికి తోచిన విధంగా వారు ఓ రేంజ్‌లో ఏసుకున్నారు. ఇండియన్ 3 సినిమా విడుదల... ఇండియన్ 2 సినిమా సమయంలోనే ఇండియన్ 3 సినిమాను సైతం షూట్ చేశారు. మొదట సింగిల్ పార్ట్ అనుకున్నప్పటికీ రెండు పార్ట్‌లుగా సినిమాను తీయాల్సి వచ్చింది. లెంగ్త్ ఎక్కువ కావడంతో రెండు పార్ట్‌లుగా మార్చారా లేదంటే బిజినెస్ కోసం రెండు పార్ట్‌లుగా చేశారా అనేది మాత్రం క్లారిటీ లేదు. మొదటి పార్ట్‌కు వచ్చిన మంచి స్పందన నేపథ్యంలో రెండో పార్ట్ ను పెద్ద ఎత్తున విడుదల చేశారు. కానీ సినిమా డిజాస్టర్‌గా నిలిచింది. అయితే ఇండియన్ 2 చివర్లో మూడో పార్ట్ కి సంబంధించిన క్లిప్స్ వేయడంతో పాటు, ట్రైలర్ ను చూపించారు. దాంతో రెండో పార్ట్ కంటే మూడో పార్ట్‌లో కథ ఎక్కువ ఉండబోతుందని, అంతే కాకుండా మొత్తం సినిమా మూడో పార్ట్‌లోనే ఉంటుందని చెప్పినట్లు అయింది. మేకర్స్ సైతం కచ్చితంగా మూడో పార్ట్ ఆకట్టుకుంటుందని హైప్ క్రియేట్ చేశారు. ఇండియన్ 2 విడుదలైన సమయంలో ఇండియన్ 3 గురించి ప్రముఖంగా చర్చ జరిగింది. కమల్ హాసన్ ఫ్యాన్స్‌తో పాటు... ఇండియన్ 3 సినిమా ఎప్పుడు వస్తుందా అని అభిమానులు ఆసక్తిగా ఎదురు చూశారు. ఇండియన్ 2 వచ్చిన ఆరు నెలల లోపు ఇండియన్ 3 వచ్చి ఉంటే కచ్చితంగా మంచి ఓపెనింగ్స్ నమోదు అయ్యేవి. సినిమా ఎలా ఉన్నా మినిమం వసూళ్లు నమోదు అయ్యేవి. కానీ ఇప్పుడు సినిమా గురించి అంతా మర్చి పోయారు. ఇండియన్ 2 గురించే ఎక్కువ చర్చ జరుగుతోంది. ఇలాంటి సమయంలో ఇండియన్ 3 సినిమాను విడుదల చేస్తాం అంటే ప్రేక్షకులు మాత్రమే కాకుండా కమల్ హాసన్ అభిమానులు కూడా పట్టించుకునే పరిస్థితి లేదు. శంకర్ దర్శకత్వంలో వచ్చిన చివరి మూవీ కూడా డిజాస్టర్‌గా నిలిచింది. అందుకే ఇండియన్ 3 సినిమా పూర్తి బజ్ కోల్పోయింది. ఇప్పుడు విడుదల చేసినా పెద్దగా ఫలితం ఉండదు అనే అభిప్రాయంను సినీ విశ్లేషకులు, మీడియా వర్గాల వారు వ్యక్తం చేస్తున్నారు. ప్రేక్షకులు ఇప్పుడు ఇండియన్ మూవీకి సంబంధించి ఏ విషయాన్ని వినాలి, చూడాలి అనుకోవడం లేదని సోషల్ మీడియా ట్రెండ్. ఓటీటీలో ఇండియన్ 3 సినిమా... ప్రతి సినిమాకు ఒక టైం వస్తుంది. ఆ టైమ్‌లో విడుదల చేస్తే కచ్చితంగా ఫలితంతో సంబంధం లేకుండా మంచి బజ్ క్రియేట్ అవుతుంది. కానీ సినిమా గురించి లో బజ్ ఉన్న సమయంలో విడుదల చేస్తే కనీసం ఓపెనింగ్స్ కూడా రావు. ఇప్పుడు ఇండియన్ 3 సినిమాను విడుదల చేసేందుకు మేకర్స్ నుంచి కదలిక కనిపిస్తోంది. త్వరలోనే బిగ్ అప్‌డేట్ ఉంటుంది అన్నట్లుగా ఇటీవల సోషల్ మీడియాలో ప్రకటన కనిపించింది. ఆ మధ్య సినిమాను డైరెక్ట్ ఓటీటీలో స్ట్రీమ్ చేసినా మంచి స్పందన దక్కి ఉండేది. అప్పుడు సినిమాను విడుదల చేయకపోవడం అనేది పెద్ద తప్పు అని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మంచి అవకాశంను మిస్ చేసుకున్న ఇండియన్ 3 మేకర్స్ ఇప్పుడు వచ్చి ఎంత పబ్లిసిటీ చేసినా పెద్దగా ఫలితం ఉండకపోవచ్చు అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. సినిమా సూపర్ డూపర్ అన్నట్లుగా ఉంటే తప్ప వసూళ్లు వచ్చే అవకాశం లేదు. ఒక వేళ డైరెక్ట్ ఓటీటీ అయితే ప్రేక్షకుల నుంచి పాజిటివ్ మౌత్ టాక్ రావాల్సి ఉంది. అది ఎంతవరకు సాధ్యం అనేది చూడాలి.



ఆకర్షణీయమైన గులాబీ రంగు చీరలో వైష్ణవి చైతన్య అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.

GODAVARI BHAVISHATH

# VAARTHA

GODAVARI SPECIAL BULLITIN

## 'Truly One of a Kind': Akshay Kumar, Madhavan and Others Mourn Nana Patekar's Death



As Preferred Source Mumbai: Akshay Kumar, R Madhavan and several other cine personalities expressed shock at the sudden demise of veteran actor Nana Patekar and paid tributes to the acclaimed performer, remembering him for his distinctive screen presence and contribution to cinema.The 75-year-old actor, celebrated for his versatility and powerful screen presence, died at his Goa residence in the early hours of Thursday after suffering a heart attack. He was found unconscious at his apartment in Dona Paula, near Panaji, and was taken to a private hospital where he was declared dead. Akshay, who famously worked with Patekar in the 2007 comedy blockbuster "Welcome" where the veteran actor's character of don Uday Shetty earned him an ardent fanbase, said he was deeply saddened by the actor's passing. "Really saddened by the news of Nana ji's passing. He was one of those rare actors who never needed to do too much to make you sit up and watch. That voice, that intensity, that honesty in every performance… he was completely his own," Akshay wrote in a post on X.

"There are so many memories from those sets that I'll always hold close. Nana ji was truly one of a kind. It's hard to believe you're gone. Thank you for all the memories. You will be missed more than words can say," said the actor, who last collaborated with Patekar for 2025's "Housefull 5". Calling Patekar a "legend", Madhavan said he was deeply moved and inspired by his performance in the 1991 critically-acclaimed movie film "Prahaar: The Final Attack". "A legend moves on. Thank you for the unforgettable moments in the Theatres, and the invaluable lessons to actors. I still remember exactly how moved and inspired I felt after watching 'Prahaar'. There will be none other like you, sir. RIP," Madhavan said on his Instagram Stories. Kangana Ranaut said the news was particularly shocking because Patekar appeared to be in good health. "Such a terrible and tragic news especially because Nana ji looked so fit and healthy. OM Shanti," she wrote.

Actor Kiara Advani paid tribute to Patekar by sharing a photograph of him on her Instagram Stories. Bhumi Pednekar also condoled Patekar's death by posting, "Rest in peace sir. Om Shanti. Condolences to his family and all his fans." Casting director Mukesh Chhabra said he was "shocked" by the news. "This is unbelievable. Rest in peace, Nana Bhai," he added. Considered among Indian cinema's most acclaimed actors, Patekar made his screen debut in "Gaman" (1978). His breakthrough came with "Parinda" (1989), which won him the National Award and the Filmfare Award for Best Supporting Actor. His film credits also included movies such as "Angaar", "Apaharan", "Krantiveer", "Agni Sakshi", "Ab Tak Chhappan", "Raajneeti" and the Marathi film "Natsamrat". He was honoured with the Padma Shri in 2013.

## JioStar's Latest Promo: Rohit, Kohli Upbeat For ICC Men's Cricket World Cup 2027




Indian legends Rohit Sharma and Virat Kohli, in a rare and candid coming together for JioStar's latest film ahead of the ODI series against Sri Lanka, starting December 13, reminisce about their memorable journey with Team India. The duo bring out their playful side in the film, cheekily recreating the signature celebrations of KL Rahul, Ravindra Jadeja and captain Shubman Gill, before turning their attention to what will be a crucial year for the Men in Blue, culminating in the ICC Men's Cricket World Cup 2027 in South Africa, setting up the punch line of the film, "Desh ka sawaal hai, maza toh aayega" ("It's a matter of national pride, it's going to be fun").

## Modi Salutes Air Warriors On Air Force Day, Hails Courage, Commitment



Prime Minister Narendra Modi on Thursday said India is proud of its air warriors and that the nation salutes their courage and commitment to protecting the skies.On the occasion of Indian Air Force Day, Modi highlighted that the force is adept at stunning adversaries not only with weaponry, but also with data and drones. Indian Air Force Day is observed on October 8 to commemorate the establishment of the force and the sacrifices made by air warriors. "India is proud of our Air Warriors. On Air Force Day, we salute their courage and commitment to protect our skies," Modi said in a post on X. In a short video posted on his social media handles, the prime minister said he wanted to convey his heartfelt greetings to every air warrior serving the nation, as well as their families, on the occasion of Indian Air Force Day.

"They have impressed every Indian with their exemplary work in the skies. They have made us feel secure," he said. Modi added that over the past decade, the world's best technologies have been made available to the Air Force and all armed forces of the country. "The Air Force is an expert in giving shock to the enemies not only through weapons, but also through data and drones. Every moment of Operation Sindoor gives proof of the might of the Indian military," he said.

## Kharge To Host Second INDIA Bloc Lunch, Anti-CEC Protest Likely



For the second consecutive day, Congress president Mallikarjun Kharge is hosting a lunch for INDIA bloc leaders at a restaurant here on Thursday, sources said.They said after the lunch it is likely that there could be a protest, demanding the resignation of Chief Election Commissioner Gyanesh Kumar. The lunch by Kharge would be hosted at Moets in Outer Circle, Connaught Place at 1:45 PM, the sources said.

This comes a day after Rahul Gandhi led INDIA bloc leaders to another resistance-packed day -- moving from the opposition grouping's vegetarian lunch at Sagar Ratna, Janpath, to near Jantar Mantar in a procession of buses for a surprise dharna. But for the second day, police stalled the planned anti-CEC protests midway, forcibly detaining him and other leaders. "We are not going to stop protesting till (Chief Election Commissioner) Gyanesh Kumar resigns. This is a fight to protect the most sacred thing in this country. There is nothing that Narendra Modi and Amit Shah can do that will stop us," Gandhi had said. There were several dramatic moments in the nearly three-hour-long bus procession and an impromptu sit-in at the roundabout in front of the Shangri-La hotel when the opposition MPs were stopped by security personnel, with Congress general secretary Priyanka Gandhi Vadra lying flat on her back on the street, clutching a copy of the Constitution, along with other women leaders. Rahul Gandhi kept resisting police attempts to put him inside a van for detention. The INDIA bloc leaders jostled with security personnel who tried to detain them and clear the area. A day after INDIA bloc MPs' march from Parliament and Rahul Gandhi's sit-in at Akashvani Bhawan on Tuesday, Kharge hosted the lunch for the MPs of the alliance at a South Indian restaurant at Janpath, seen by many as a show of solidarity and a cover for launching another street protest.

## SC Directs Centre To Form Panel On Unethical Pharma Marketing



The Supreme Court on Thursday directed the Centre to constitute a committee to consider the suggestions and give recommendations to the government for ensuring that pharmaceutical companies do not indulge in unethical marketing practices.A bench of Justices Vikram Nath and Sandeep Mehta passed the order on a plea which sought a direction that till an effective law was enacted, the top court may lay down guidelines to control and regulate unethical marketing practices by pharmaceutical companies. On September 8, the Centre had told the apex court that it was setting up a three-member panel to suggest a statutory framework for ensuring that pharmaceutical companies do not indulge in unethical practices. "We have directed the Union of India to constitute a committee and the committee will consider the suggestions, representations and thereafter give its recommendations to the Union of India," the bench said while pronouncing its order.

The bench posted the matter for January 29 for consideration of the compliance affidavit by the Centre. While hearing the matter on September 8, the Centre had sought two-month time during which the committee would submit its report that will be placed before the court for approval. The Centre had agreed that there was a need to strengthen the mechanism to ensure that pharmaceutical companies do not indulge in any unethical practices.

"The detailed discussions have taken place and with a view to find out the possible solution, it is decided to constitute a three-member committee requesting them to provide their report on the issues as to whether and if yes, what can be the statutory framework to ensure that pharmaceutical companies also do not indulge into such unethical practices," the Centre had said. It had said till such time the report was received and a decision was taken based thereupon, the Uniform Code for Pharmaceutical Marketing Practices, 2024 will govern the field.

## El Nino Will Intensify, Then Peak in December: UN



Geneva: El Nino will intensify even more before peaking in December, the United Nations said on Thursday, warning it could be among the strongest witnessed since at least 1950. The naturally occurring weather phenomenon is set to bring higher temperatures to much of the planet, the UN's weather and climate agency said, with its impact compounding the effects of man-made climate change. "El Nino will continue to intensify ahead of its forecast peak in December," the World Meteorological Organization (WMO) said in its monthly Global Seasonal Climate Update.

"It is likely to bring above-average temperatures to much of the globe and shift rainfall patterns, increasing the risk of drought and floods in different regions." El Nino warms surface temperatures in the central and eastern equatorial Pacific Ocean, bringing worldwide changes in winds, pressure and rainfall patterns. It typically takes place every two to seven years and lasts around nine to 12 months. Conditions oscillate between El Nino and its opposite La Nina, with neutral conditions in between. El Nino 'strengthening rapidly' "Sea-surface temperatures in the central and eastern tropical Pacific are forecast to increase to record levels during October-November-December 2026, reflecting the strengthening of the El Nino event which will drive weather patterns and impact economies, ecosystems and communities across the globe," the WMO said.

The forecast is based on consensus across 13 leading national and international meteorological centres. "El Nino is firmly established and strengthening rapidly," said WMO chief Celeste Saulo. "WMO forecasts indicate a near-100 percent likelihood that it will persist through February 2027, potentially being one of the strongest since at least 1950." Saulo explained that El Nino does not add new heat to the planet, but releases heat being stored in the ocean.

"The ocean it's drawing from is the warmest we've ever measured it. There is simply more heat available to release," she said. Sea temperatures record The index which measures sea surface temperature anomalies across the central-eastern equatorial Pacific -- the region at the heart of El Nino -- increased from 1.6C above normal in June to 2.5C above normal in August. For October-November-December, the anomaly is forecast to reach approximately 3.7C above normal. This would be the highest since observations began, eclipsing the previous record of 2.6C set in 2015-2016. The last El Nino contributed to making 2023 the second-hottest year on record and 2024 the all-time high at around 1.55C above the 1850-1900 pre-industrial average. While El Nino usually peaks between November and February, the resulting spike in temperatures typically comes later. This El Nino is already hitting some regions hard, including in Central America, where animals and crops are dying from drought.

# నాయకులు కార్యకర్తల సమక్షంలో మాజీ శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు పుట్టినరోజు వేడుకలు



కాకినాడ జిల్లా: జగ్గంపేట మండలం స్థానిక జగ్గంపేట గ్రామంలో జగ్గంపేట నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీఈసీ మెంబర్ జ్యోతుల చంటిబాబు పుట్టినరోజు సందర్భంగా, నాయకులు కార్యకర్తలు సమక్షంలో జగ్గంపేటలోని వారి పార్టీ కార్యాలయంలో అత్యంత ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా కార్యకర్తలతో కలిసి జ్యోతుల రామస్వామి ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి కార్యకర్తలకు తినిపించారు. ఈ సందర్భంగా జగ్గంపేట గ్రామం మాజీ ఉపసర్పంచ్ బండారు రాజా మాట్లాడుతూ, ప్రజల మనిషి, ప్రజల కోసం నిరంతరం శ్రమించే వ్యక్తి, జ్యోతుల చంటిబాబు అని, అధికారంలో ఉన్నప్పుడు జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కోసం పనిచేసారని, అలాంటి నాయకుడు మళ్ళీ తమ నియోజకవర్గ ప్రజలకు నాయకత్వం వహించాలని, నిత్యం ప్రజలకు అండగా నిలుస్తూ, ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటూ, ప్రజా మనిషిగా పేరుపొందిన జ్యోతుల చంటిబాబు పుట్టినరోజు సందర్భంగా కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి ఆయన పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం ఆనందకరమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంచి లక్ష్మణ్ దొర, దోమల గంగాధర్, అప్పారావు కాపు, పెద్దకాపు, బుద్దిరెడ్డి చెక్కరరావు, నగేష్, సబ్బి శీను , వీధి శ్రీను, కౌశిక్, గౌస్, చిట్టిబాబు, వివేక్, బుజ్జి, తదితర కార్యకర్తలు జ్యోతుల చంటిబాబు అభిమానులు పాల్గొన్నారు...

# కాకినాడ రూరల్‌లో 43,399 ఓట్లపై ఇంటింటి సర్వే ఆర్ డి ఓ మల్లిబాబు



కాకినాడ సిటీ అక్టోబర్ 8 జి ఎస్ బి వార్త : కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కాకినాడ రూరల్ అసెంబ్లీ నియోజకవర్గంలో చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (రా×=-2026) ప్రక్రియలో భాగంగా తొలగించిన ఓటర్లపై ఇంటింటి సర్వే ప్రారంభమైంది. ఈ మేరకు కాకినాడ రూరల్ అసెంబ్లీ నియోజకవర్గం ఏఈఆర్ఓ, తహసీల్దార్ కార్యాలయం నుంచి ప్రత్యేక ప్రకటన విడుదలైంది. SIR-2026లో భాగంగా 38-కాకినాడ రూరల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో మొత్తం 2,71,318 మంది ఓటర్లు ఉన్నట్లు గుర్తించగా, డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా ప్రకారం 2,27,919 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుషులు 1,12,443 మంది, మహిళలు 1,15,469 మంది, థర్డ్ జెండర్ ఓటర్లు 7 మంది ఉన్నారు. నియోజకవర్గంలో మొత్తం 281 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. SIR ప్రక్రియలో వివిధ కారణాలతో సుమారు 43,399 మంది ఓటర్లను జాబితా నుంచి తొలగించినట్లు అధికారులు తెలిపారు. తొలగించిన ఓటర్ల విషయంలో ఇంటింటి సర్వేను అక్టోబర్ 8, 2026 నుంచి చేపట్టాలని ఎన్నికల సంఘం సూచించడంతో, 38-కాకినాడ రూరల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని 281 మంది బూత్ లెవల్ అధికారులకు (దీూాలు) అవసరమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ నెల 16వ తేదీ వరకు ఓటర్ల జాబితా పరిశీలన ప్రక్రియ కొనసాగుతుందని అధికారులు పేర్కొన్నారు. తొలగించబడిన ఓటర్లలో అర్హత ఉన్న వారు తగిన ఆధారాలు సమర్పించి ఫారం-6 ద్వారా తిరిగి ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు ఉండేలా, అర్హత లేని వ్యక్తుల పేర్లు ఓటర్ల జాబితాలో లేకుండా చూడటమే SIR ప్రక్రియ ప్రధాన ఉద్దేశమని అధికారులు వెల్లడించారు. అలాగే వచ్చే ఏడాది జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండే యువత కూడా ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం ఉందని, వారిని నిబంధనల ప్రకారం పరిగణిస్తామని తెలిపారు. ఓటర్ల జాబితా విడుదల అనంతరం కూడా అర్హత కలిగిన వారు ఫారం-6 ద్వారా ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పారదర్శకంగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ కొనసాగుతుందని పేర్కొన్నారు.

# మచ్చ మురళి కుటుంబానికి కంబాల రూ.10 వేల ఆర్థిక సాయం



గోకవరం అక్టోబర్ 8జి ఎస్ బి వార్త : అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన దళిత నాయకుడు మచ్చ మురళి కుటుంబానికి విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు గారు రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని బుధవారం అందించారు. తూర్పుగోదావరి జిల్లా, జగ్గంపేట నియోజకవర్గం గోకవరం సంజీవయ్య నగర్‌కు చెందిన మచ్చ మురళి అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన కార్యం నిమిత్తం కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించాలని దళిత నాయకుడు వరసాల ప్రసాద్‌తో పాటు పలువురు దళిత యువకులు కంబాల శ్రీనివాసరావును గారిని కోరారు. వెంటనే స్పందించి కంబాల శ్రీనివాసరావు గారు రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ మొత్తాన్ని మురళి కుటుంబ సభ్యులకు స్వయంగా అందజేయాలని వరసాల ప్రసాద్, దళిత యువతకు సూచించారు. కంబాల శ్రీనివాసరావు గారి ఆదేశాల మేరకు వరసాల ప్రసాద్‌తో పాటు దళిత యువకులు మచ్చ మురళి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ.10 వేల నగదును వారికి అందజేశారు. మచ్చ మురళి కుటుంబానికి అండగా నిలిచిన కంబాల శ్రీనివాసరావు గారికి కుటుంబ సభ్యులు, దళిత యువత కృతజ్ఞతలు తెలిపారు.

# కాకినాడ జిల్లాలో మద్యం దుకాణాల కేటాయింపు డ్రా పూర్తి

కాకినాడ సిటీ అక్టోబర్ 8 జి ఎస్ బి వార్త : కాకినాడ జిల్లాలో మద్యం దుకాణాల కేటాయింపు ప్రక్రియ ప్రశాంతంగా జరిగింది. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో, డీఆర్వో, ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ సమక్షంలో లక్కీ డ్రా నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 38 మద్యం దుకాణాలకు నోటిఫికేషన్ విడుదల చేయగా, 155 దరఖాస్తులు అందాయి. వీటిలో నాలుగు కంటే ఎక్కువ దరఖాస్తులు వచ్చిన 27 దుకాణాలకు విజయవంతంగా డ్రా పూర్తి చేసి కేటాయింపులు చేపట్టారు. మిగిలిన దుకాణాలకు సంబంధించి ఒకటి లేదా రెండు దరఖాస్తులు మాత్రమే రావడంతో పాటు, నాలుగు దరఖాస్తుల నిబంధన పూర్తికాని కారణంగా వాటికి ప్రస్తుతానికి డ్రా నిలిపివేశారు. ఆ దుకాణాల కోసం త్వరలోనే మరోసారి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసి, కొత్తగా దరఖాస్తులు స్వీకరించిన అనంతరం రెండో విడత డ్రా నిర్వహిస్తామని అధికారులు వెల్లడించారు. కార్యక్రమంలో డిఆర్వో డాక్టర్. తిప్పే నాయక్, ఎక్సైజ్ డీసీ మురళి, సూపరింటెండెంట్ కృష్ణకుమారి, ఏసీ రామమోహన్, ఎస్పై కుమార్, సిఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.




# పీఎం సూర్య ఘర్‌తో విద్యుత్ బిల్లుల భారం దూరం

### ఎమ్మెల్యే వనమాడి కొండబాబు




కాకినాడ సిటీ అక్టోబర్ 8 జి ఎస్ బి వార్త : నెలనెలా పెరుగుతున్న కరెంట్ బిల్లుల భారాన్ని తగ్గించుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'పీఎం సూర్య ఘర్--ముఫ్త్ బిజిలీ యోజన'ను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పిలుపునిచ్చారు. కాకినాడ బాలాజీ చెరువు సెంటర్‌లో నిర్వహించిన 'సేవా సేతు అభియాన్' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సౌర విద్యుత్ అనేది కేవలం బిల్లులు తగ్గించుకునే మార్గమే కాకుండా భవిష్యత్ అవసరాలకు ఒక శాశ్వత పరిష్కారమని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా కోటి గృహాలపై సోలార్ రూఫ్‌టాప్ వ్యవస్థలను ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ పథకానికి భారీగా ఆర్థిక రాయితీని అందిస్తోందని తెలిపారు. పథకం వివరాలను అధికారులు వివరిస్తూ, మొదటి 2 కిలోవాట్ల వరకు కిలోవాట్‌కు రూ.30 వేలు, అదనంగా ఏర్పాటు చేసుకునే మరో కిలోవాట్‌కు రూ.18 వేల చొప్పున గరిష్ఠంగా రూ.78 వేల వరకు కేంద్రం రాయితీ అందిస్తుందని తెలిపారు. సాధారణంగా నెలకు 0-150 యూనిట్ల వినియోగం ఉన్న ఇళ్లకు 1-2 కిలోవాట్లు, 150-300 యూనిట్లు వాడే గృహాలకు 2-3 కిలోవాట్ల సామర్థ్యం అనుకూలంగా ఉంటుందని స్పష్టం చేశారు. పథకంపై ప్రజల్లో పూర్తిస్థాయి అవగాహన కల్పించే బాధ్యతను స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. అర్హుల గుర్తింపు, దరఖాస్తు విధానం, అనుమతుల ప్రక్రియపై ప్రజలకు మార్గదర్శనం చేస్తూ అధికారులకు, ప్రజలకు మధ్య వారధిలా పనిచేయాలన్నారు. దరఖాస్తు నుంచి మీటరింగ్ ప్రక్రియ వరకు అధికారులు ప్రజలకు సంపూర్ణ సహకారం అందించాలని, దళారులను నమ్మి మోసపోకుండా అధికారిక మార్గాల్లోనే దరఖాస్తు చేసుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్‌ఈ ఉదయ్ భాస్కర్, విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.?

# కోరుకొండ లక్ష్మీ నరసింహ స్వామి వారి పవిత్రోత్సవాలు..

### ఘనంగా ముగింపు ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీ బత్తుల..



కోరుకొండ అక్టోబర్ 8 (జి ఎస్ బి వార్త) బలరామకృష్ణ పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికిన ఆలయ అర్చకులు, నిర్వాహకులు ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కోరుకొండ స్వయంభూ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి దేవస్థానంలో శ్రీ వైఖసన భగవత్ ఆగమ శాస్త్ర ప్రకారం, శ్రీ వైష్ణవ సాంప్రదాయ ప్రకారం ద్రవిడ ప్రబంధన, వేద పారాయణ, శ్రీ వైఖానస ఆగమపండితుల శ్రీమాన్ శ్రీ వాఖాని మణికంఠ చార్యులు వారి బ్రహ్మత్వంలో, శ్రీ స్వామి వారి వంశ పారంపర్య అర్చక స్వాములు పెదపాటి , పెద్దింటి, పెరవలి వారి స్వీయ పర్యవేక్షణలో, అనువంశిక ధర్మకర్త శ్రీమాన్ శ్రీ పరాశర రంగరాజా భట్టర్ వారు మరియు కార్యనిర్వహణాధికారి వారి నేతృత్వంలో అత్యంత వైభవంగా జరుగుతున్న దివ్య పవిత్రోత్సవాలు గురువారం చివరి రోజు వేద పండితుల దివ్య మంత్రోచ్ఛారణలు, భక్తిశ్రద్ధల నడుమ అత్యంత వైభవంగా ముగిశాయి. ఈ ముగింపు మహోత్సవంలో రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి పాల్గొని స్వామివారిని దర్శించుకుని, విశేష పూజలు నిర్వహించారు. ఉత్సవాల ఆఖరి రోజున దేవాలయంలో వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య అనేక శాస్త్రోక్త పూజా కార్యక్రమాలు జరిగాయి. విష్వక్సేనారాధన, పుణ్యాహవచనంలతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఆ తర్వాత పవిత్ర విసర్జన, పూర్ణాహుతి, సప్తదశ కలశప్రోక్షణ ఘట్టాలను వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామివారికి శాంతి కళ్యాణం, విశేష నివేదన, నీరాజనమంత్రపుష్ప తీర్థప్రసాదగోష్టి అత్యంత వైభవంగా జరిగాయి. అనంతరం పవిత్రమాలాప్రసాద వితరణ వేదాశీర్వచనం యజ్ఞశాల దేవతా ఉద్వాసన మరియు మంగళాశాసనములు తో పవిత్రోత్సవాలు మంగళప్రదంగా పూర్తయ్యాయి. రాజానగరం నియోజకవర్గ ప్రజల శ్రేయస్సే ధ్యేయం: ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ స్వయంభూ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి దివ్య పవిత్రోత్సవాల ఆఖరి రోజు పూజల్లో పాల్గొనడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని తెలిపారు. కోరుకొండ స్వామివారి దివ్య ఆశీస్సులతో రాజానగరం నియోజకవర్గంలో ఉన్న ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నాను. క్షేత్ర సమగ్ర అభివృద్ధికి, భక్తులకు అవసరమైన అన్ని మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం తరఫున శాయశక్తులా కృషి చేస్తాం" అని తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఏపీ ఆర్ చౌదరి నీరుకొండ వీరన్న చౌదరి, అడపా సుధీర్ కుమార్, అడపా వీరబాబు, అడ్డాల శ్రీనివాస్, కటకం చలం, ఆలయ అధికారులు, అర్చకులు, జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# 9 మూడు రోజుల పాటు కాకినాడలో నారెడ్కో హోమ్ ఎక్స్‌పో




కాకినాడ సిటీ అక్టోబర్ 8 జి ఎస్ బి వార్త : నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ (నారెడ్కో)కాకినాడ చాప్టర్ ఆధ్వర్యంలో ఈనెల 9, 10, 11 తేదీలలో స్థానిక మెయిన్ రోడ్డులోని ఎస్ఆర్ఎంటి ఫంక్షన్ హాల్‌లో నారెడ్కో హోమ్ ఎక్స్‌పో 2026ను భారీ ఎత్తున నిర్వహించనున్నారు. ఈ ప్రదర్శన ఏర్పాట్లకు సంబంధించిన సమన్వయ సమావేశం, కర్టెన్ రైజర్ కార్యక్రమం నగరంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఆర్ఎంటి ఫంక్షన్ హాల్లో ఈ వివరాలను కాకినాడ చాప్టర్ అధ్యక్షుడు పేర్ల వేణుగోపాలరావు, కార్యనిర్వాహక ఉపాధ్యక్షుడు దండం రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి పెనుమత్స పృథ్వీరాజులు వివరాలు వెల్లడించారు. కాకినాడ చాప్టర్ ప్రారంభమైన ఏడాది తొమ్మిది నెలల్లోనే భవన, లేఔట్ నిబంధనలపై జేఎన్‌టీయూ కాకినాడ సహా పలు వేదికలపై విస్తృత అవగాహన సదస్సులు నిర్వహించినట్లు తెలిపారు. నిర్మాణ రంగంలో ఆధునిక సాంకేతికత, బడ్జెట్ అంచనాలు, అగ్నిమాపక భద్రత వంటి కీలక అంశాలపై సెమినార్లు నిర్వహిస్తూ బిల్డర్లు, డెవలపర్లకు నిరంతరం తోడ్పాటు అందిస్తున్నామని వివరించారు.

ప్రజలకు రియల్ ఎస్టేట్ రంగాన్ని మరింత సులభంగా చేరువ చేసే లక్ష్యంతోనే ఈ హోమ్ ఎక్స్‌పోను ఏర్పాటు చేస్తున్నామని నిర్వాహకులు పేర్కొన్నారు. ఒకే ప్రాంగణంలో ఓపెన్ ప్లాట్లు, అపార్ట్‌మెంట్లు, విల్లాలు, వ్యక్తిగత గృహాలతో పాటు నిర్మాణ సామగ్రి ప్రదర్శనలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. నాణ్యత, విశ్వసనీయతతో కూడిన ప్రాపర్టీలను ఎంచుకునేందుకు వినియోగదారులకు, పెట్టుబడిదారులకు ఈ ఎక్స్‌పో అద్భుతమైన వేదికగా నిలుస్తుందని స్పష్టం చేశారు. ప్రదర్శనలో స్టాళ్లు ఏర్పాటు చేస్తున్న బిల్డర్లు, వాణిజ్య భాగస్వాములకు వారు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షుడు వీరంరెడ్డి వెంకటరమణమూర్తి, కోశాధికారి విత్తనాల నాగేశ్వరరావు, సభ్యుడు యాళ్ళ వెంకటేశ్వరరావు, ఇంకా మొసలికంటి సురేష్, సూరాడ దుర్గాప్రసాద్, ఏకుల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల కోఆర్డినేషన్ కమిటీల ప్రకటించాలని నిర్ణయం

25 పార్లమెంట్, 175 అసెంబ్లీ నియోజకవర్గాలకు ప్రత్యేక అడ్‌హాక్ కమిటీల ఏర్పాటు

జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్వీయ పర్యవేక్షణలో కమిటీల ఏర్పాటు

విజయవాడ మినహా మిగతా పార్లమెంట్ కమిటీలు ప్రకటించాలని నిర్ణయం

(జివిస్ బి వార్త) : ఆంధ్రప్రదేశ్‌లో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, 25 పార్లమెంట్, 175 అసెంబ్లీ నియోజకవర్గాలకు ప్రత్యేక అడ్‌హాక్ కమిటీలను జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్వీయ పర్యవేక్షణలో ఏర్పాటు చేశారు. క్షేత్రస్థాయి వాస్తవ సమాచారాన్ని సేకరించి, ఆ నివేదికలను సిద్ధం చేసి స్థానిక ఎన్నికల కో ఆర్డినేషన్ కేంద్ర కమిటీ ద్వారా అధ్యక్షుల వారికి ఈ కమిటీలు అందించనున్నాయి.

# కోటి గ్రామంలో వైయస్సార్ పార్టీ దే పై చేయి..

### మండల వైసిపి అధ్యక్షుడు అడపా..



కోరుకొండ అక్టోబర్ 8 (జి ఎస్ బి వార్త) : కోటి గ్రామంలో ఎప్పుడు వైసీపీ దే పై చేయి అని మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అడపా కనకరాజు అన్నారు .గురువారం కోటి గ్రామంలో జరిగినటువంటి మీడియా సమావేశంలో అడపా కనకరాజు మాట్లాడుతూ కోటి గ్రామంలో మొత్తం వైసిపి తుడిచిపెట్టుకుపోయిందని ఎమ్మెల్యే అనటం సరి కాదని అన్నారు. తమ గ్రామంలో స్థానిక ఎన్నికలలో జనసేన (కూటమితో సహా) పార్టీ విజయం సాధించలేదు అని అన్నారు. ఇప్పటికే కోటి గ్రామంలో జనసేన పార్టీ రెండు వర్గాలుగా ఉందని వాటిని ఏకం చేస్తే గొప్ప అని అన్నారు. తమ గ్రామంలో ఎనిమిది వందల నుంచి వెయ్యి ఓట్లు వరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎన్నికలలో విజయం సాధించడం ఖాయం అని అన్నారు. గత సార్వత్రిక ఎన్నికలలో కూటమి గాలిలో 50 ఓట్లు పైగా వైయస్సార్ పార్టీ కోటి గ్రామంలో మెజారిటీ సాధించింది అని కనకరాజు పేర్కొన్నారు. కోటి గ్రామంలో వైయస్సార్ పార్టీకి రెండు ఓట్లు పడితే ఒక ఓటు జనసేన కి పడుతుందని అన్నారు. ఈ మీడియా సమావేశంలో తాజా మాజీ ఎంపీటీసీ గట్టి ప్రసాద్, మాజీ సర్పంచ్ వెంటపాటి దుర్గారావు అడపా శివ నాగు, గట్టి పోసి బాబు, దూలం మణికంఠ బొల్లెద్దుపాటి సత్యనారాయణ, ఉల్లి కృష్ణ, పెద్ద సంఖ్యలో వైయస్సార్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# ఐకమత్యంతో కూటమి విజయానికి కృషి చేయండి ..జిల్లా టిడిపి అధ్యక్షుడు బొడ్డు..



కోరుకొండ అక్టోబర్ 8 (జి ఎస్ బి వార్త) స్థానిక ఎన్నికలలో కూటమి ఐకమత్యంతో ఉండి విజయానికి కృషి చేయాలని తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రాజానగరం టిడిపి ఇన్చార్జ్ రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి అన్నారు. గురువారం బూరుపూడి గ్రామంలో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు బూరుగుపూడి పిఎసిఎస్ అధ్యక్షుడు కంటే నాగ కేశవరావు అధ్యక్షతన టిడిపి పార్టీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి బొడ్డు వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ కూటమి ఐకమత్యంతో ముందుకు నడిస్తే విజయం ఖాయం అన్నారు .జనసేన తెలుగుదేశం ఎవరికి వచ్చినప్పటికీ అందరూ పార్టీ విజయం కోసం పని చేయాలన్నారు. అదేవిధంగా కంటే కేశవరావు కంటే గణపతి తదితరుల విజ్ఞప్తి మేరకు రోడ్లు డ్రైన్లు మంజూరు చేయటానికి బొడ్డు వెంకటరమణ చౌదరి సంసిద్ధం వ్యక్తం చేశారు. బూరుగుపూడి నుండి బూరుగుపూడి గేట్ వరకు రోడ్డు వెడల్పు చేసి డివైడర్, సెంట్రల్ లైటింగ్ పెట్టడానికి ప్రణాళికలు సిద్ధం చేశానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు దూది కాంతారావు, క్లస్టర్ ఇంచార్జ్ దిడ్డి మాధవరావు, టిడిపి నాయకులు కంటే గణపతి, గండి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చూపును కాపాడుకుందాం, వెలుగుల జీవితాన్ని ఆస్వాదిద్దాం."డా శ్రీకాంత్,డా అడ్డాల



కాకినాడ, (జివిస్ బి వార్త ) : స్థానిక రామారావు పేట వద్ద ఉన్న జయంతి కంటి ఆసుపత్రిలో ప్రపంచ దృష్టి దినోత్సవం సందర్భంగా డాక్టర్ శ్రీకాంత్ చే ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి,నేత్రదానం పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డా అడ్డాల మాట్లాడుతూ

"ప్రతి సంవత్సరం అక్టోబర్ నెలలోని రెండవ గురువారం ప్రపంచ దృష్టి దినోత్సవాన్ని నిర్వహిస్తారని, చూపు లోపం, అంధత్వం పట్ల ప్రజల్లో అవగాహన పెంచడం మరియు కంటి ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడం ఈ రోజు యొక్క ముఖ్య ఉద్దేశం అని, చూపు విలువ తెలిసిన రోజే, కంటి సంరక్షణ బాధ్యత పెరుగుతుంది. మీ కళ్ళను ప్రేమించి, మీ కంటి ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు." కంటి వైద్య నిపుణులు డా శ్రీకాంత్ మాట్లాడుతూ "కంటి ఆరోగ్య సంరక్షణ కోసం సంవత్సరానికి కనీసం ఒకసారి కంటి పరీక్ష చేయించుకోవాలని, ల విటమిన్-ఎ సమృద్ధిగా లభించే క్యారెట్లు, ఆకుకూరలు, చేపలు మరియు గుడ్లు తీసుకోవాలని, డిజిటల్ పరికరాలు ఉపయోగిస్తున్నప్పుడు 20-20-20 నియమాన్ని పాటించాలని (ప్రతి 20 నిమిషాలకు, 20 అడుగుల దూరంలో ఉన్న వస్తువును 20 సెకన్ల పాటు చూడటం), ఎండలో వెళ్లేటప్పుడు సన్‌గ్లాసెస్ వాడటం మరియు ప్రమాదకర పనులు చేసేటప్పుడు రక్షణ కళ్ళజోడు ధరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ఓపెన్ లాటరీ విధానంలో దుకాణం ఎంపిక

రంపచోడవరం, అక్టోబర్, 08 :-(జివిస్ బి వార్త) : పోలవరం జిల్లా లో 2026-2027 సంవత్సరానికి నూతన ూా4 షాప్ పాలసీ కింద లాటరీ విధానం లో షాప్ కేటాయింపు పారదర్శకం నిర్వహించడం జరిగిందని పోలవరం జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్ పేర్కొన్నారు. గురువారం రంపచోడవరం ఐటీడీఏ సమావేశ మందిరంలో అడ్డతీగల లోని మద్యం దుకాణం నెంబర్ - 28 కు సంబంధించి ఓపెన్ లాటరీ విధానంలో దుకాణం ఎంపిక ప్రక్రియను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పోలవరం జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం లాటరీ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఓపెన్ లాటరీ ద్వారా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల సమక్షంలో లాటరీ నిర్వహించగా,ఎస్. ఎస్ రెడ్డి అనే అభ్యర్థి కి పోలవరం జిల్లా లోని అడ్డతీగల మద్యం దుకాణం నెంబర్ 28 కు ఎంపికయ్యారనీ ఆయన పేర్కొన్నారు.

లాటరీ ప్రక్రియ మొత్తం నిబంధనల మేరకు,ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పారదర్శకంగా నిర్వహించడం జరిగిందని అయన తెలిపారు. ఎంపికైన అభ్యర్థికి తదుపరి లైసెన్స్ ప్రక్రియను నిబంధనల ప్రకారం పూర్తి చేయనున్నట్లు ఆయన తెలిపారు. అడ్డతీగల గ్రామంలోని షాప్ నెంబర్ 28కి ఏడుగురు దరఖాస్తు చేసుకోనగ అందరి సమక్షమున పారదర్శకంగా లాటరీ నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ షాపుకు లాటరీ ద్వారా ఎంపికైన వారు ప్రభుత్వ నిబంధన ప్రకారం రుసుము చెల్లించని ఎడల లాటరీలో రెండో అభ్యర్థికి షాప్ కేటాయించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్నెంట్ సుబ్రమణ్యం, సర్కిల్ ఇన్స్పెక్టర్లు శ్రీధర్, ఇంద్రజిత్ ఎక్సైజ్ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



